SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & MADRAS

304092

ప్రముఖ మాస పత్రిక
భారతి
చదవండి

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
చందా వివరాలు

	ఏజంటు ద్వారా రూ. పై.	పోస్టు ద్వారా రూ. పై.
సంవత్సరం చందా	26-00	31-20
అర్ధసంవత్సరం	13-00	15-60
మూడు మాసములకు	6-50	7-80

ఉదయం ** విజయవాడ బుధవారం 12-1-1972 Regd. H. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 58 సంచిక 279 6 పుటలు 16 పైసలు విడిగా కాపీ ధర 2 పైసలు మొత్తం 18 పైసలు

STATE INFORMATION CENTRE ANDHRA PRADESH HYDERABAD

వాయువ్యసరిహద్దు రాష్ట్రంలో తీవ్ర అశాంతి: హఠాత్తుగా భుట్టో పెషావర్ యాత్ర

గవర్నర్‌పై జరిగిన దాడి చేసినట్లు వార్త: బలూచిస్తాన్‌లో కూడా సంక్షోభం

ఇస్లామాబాద్, జనవరి 11 :

పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ జుల్ఫికర్ అలీ భుట్టో నిన్న రాత్రి అకస్మికంగా విమానంలో పెషావర్ వెళ్లారు. సంక్షుభితంగా ఉన్న వాయువ్య సరిహద్దు రాష్ట్రంలో వ్యాపించిన రాజకీయ అశాంతిని గూర్చి దర్యాప్తు జరపడానికే ఆయన అక్కడకు వెళ్లినట్లు తెలుస్తోంది.

అధ్యక్షుని ఆకస్మిక ప్రయాణం గూర్చి అధికారులు ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. జాతీయ అవామీ పార్టీ నాయకుడు శ్రీ ఖాన్ అబ్దుల్ వలీఖాన్‌తో చర్చలు జరిపేందుకే శ్రీ భుట్టో పెషావర్ వెళ్లారని ఇస్లామాబాద్‌లోని రాజకీయ వర్గాలవారు తెల్పారు.

సైనిక శాసనాన్ని రద్దు చేయాలని, జాతీయ రాష్ట్ర శాసన సభలకు అధికారం బదిలీ చేయాలని జాతీయ అవామీ పార్టీ కోరుతోంది. రాష్ట్ర ప్రభుత్వాలను ఏర్పాటు చేయడానికి, తమకు ఇష్టమైన గవర్నర్‌ను ఎన్నుకొనడానికి మెజారిటీ పార్టీని అనుమతించాలని బలూచిస్తాన్‌లోనూ, వాయువ్య సరిహద్దు రాష్ట్రంలోనూ ఈ పార్టీ నాయకులు కోరుతున్నారు. ఆ రెండు రాష్ట్రాల లోనూ జాతీయ అవామీ పార్టీ ఆధిక్యతలో ఉన్నది.

గత నెలలో శ్రీ భుట్టో శ్రీ గవుస్ బక్ష్ రాయ్ సనీని బలూచిస్తాన్ గవర్నర్‌గా నియమించడంతో ఆ రాష్ట్రం, రాజధాని క్వెట్టాలో కొట్లాటలు జరిగాయి. తత్ఫలితంగా శ్రీ భుట్టో నాయకత్వంలోని పీపుల్స్ పార్టీ కార్యకర్త ఒకరు మరణించారు.

బలూచిస్తాన్‌కు చెందని వ్యక్తిని శ్రీ భుట్టో గవర్నర్‌గా నియమించడం జాతీయ అవామీ పార్టీ నాయకులకు ఆగ్రహం కలిగించింది. గవర్నర్‌ను నియమించే ముందు తమను సంప్రదించి, ఉండవలసిందనివారు అన్నారు.

వాయువ్య సరిహద్దు రాష్ట్రంలో కూడా ఇలాంటి చిక్కులే రగులు కొంటున్నట్లు వార్తలు అందాయి. ఆ రాష్ట్రం గవర్నర్‌గా నియుక్తులైన శ్రీ షేర్‌పావ్ రాష్ట్ర పీపుల్స్ పార్టీ అధ్యక్షుడు. శ్రీ భుట్టోకు సన్నిహిత మిత్రులు.

గత ఆదివారంనాడు గవర్నర్ భవనంవద్ద జరిగిన సభ సందర్భంగా ఈ రాష్ట్రానికి చెందిన శ్రీ షేర్‌పావ్‌పై దాడి జరిగినట్లు రావల్పిండిలోని ఒక వార్తా పత్రిక నిన్న తెలియజేసింది.

దుండగులు గవర్నర్ కోటులించివేసి, ఆయన జుట్టు పట్టుకుని, క్రింద పడకొట్టారనీ, ఆయన కాలికి దెబ్బ తగిలిందనీ ఆ పత్రిక వివరించింది.

సభకు హాజరైన కొందరు వ్యక్తులు తమ సాధక బాధకాలను నివారించుకునే ఉద్దేశ్యంతో అక్కడకు వచ్చారని అంటూ, గవర్నర్ ప్రసంగం వినడానికి నిరాకరించడంతో గొడవ ప్రారంభమైందని కూడా రావల్పిండి పత్రిక తెల్పింది.

ఈ సంఘటనతో శ్రీ భుట్టో పెషావర్ వెళ్ళి, ఆ అశాంతిని గూర్చి దర్యాప్తు జరపడానికి ప్రేరేపించి ఉంటుందని ఇక్కడ రాజకీయ వర్గాలవారు భావిస్తున్నారు.

"భారతదేశం నుంచి పాకిస్తాన్ విడిపోతే తప్పులేదు. కానీ పాకిస్తాన్ నుంచి బంగ్లాదేశ్ విడిపోతే తప్పు!"

విశాఖపట్నంలో తూర్పు మధ్యధరా నౌకా బల ప్రధాన కార్యాలయాన్ని రక్షణమంత్రి శ్రీ జగ్జీవన్‌రాం మొన్న శనివారం నాడు సందర్శించినప్పుడు ముంచివేయబడిన పాకిస్తాన్ సబ్‌మెరిన్ గాజీ—తాలూకా భాగాలను వైస్ అడ్మిరల్ కృష్ణన్ చూపిస్తున్న దృశ్యం

కాబూల్‌లో భుట్టో

న్యూఢిల్లీ, జనవరి 11: పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ జుల్ఫికర్ అలీ భుట్టో, నిమానదళాధిపతి ఏర్ మార్షల్ అబ్దుల్‌రహీం ఖాన్‌లో కలిసి నేడు కాబూల్ చేరారు.

ఆయన పెషావర్‌లోని సైనికదళ కేంద్రాన్ని సందర్శించిన తర్వాత రావల్పిండికి తిరిగి రావలసింది. కాని కాబూల్ చేరినట్లు ప్రకటన జరిగింది.

శ్రీ భుట్టో రావల్పిండికి బయలుదేరారని పాకిస్తాన్ రేడియో ముందుగా ప్రకటించింది. ఆ తర్వాత రెండు గంటలకు ఆయన అఫ్ఘనిస్తాన్ సందర్శించినట్లు వెల్లడించింది. ఆ తర్వాత మరొక గంటకు విమానదళాధిపతి కూడా ఆయన వెంట వున్నట్లు వెల్లడించింది.

అధ్యక్షుని ప్రయాణంలో హఠాత్తుగా జరిగిన ఈ మార్పుకు కారణాల వివరణ జరగలేదు కాని కాబూల్‌లోని గుల్‌ఖానా రాజప్రసాదములో ఇంకా సమావేశాలు జరుగుతున్నవి అని ప్రకటించింది.

కాబూల్‌లో విమానాశ్రయం వద్ద అఫ్ఘన్ రాజు శ్రీ జహీర్‌షా, మంత్రులు శ్రీ భుట్టోకు స్వాగతం చెప్పారని, శ్రీ భుట్టో పాక్ రాయబారి కార్యాలయాన్ని సందర్శించారని కూడా ఆ ప్రకటనలో ఉంది.

రావల్పిండి చేరిక

శ్రీ భుట్టో నేటి సాయంకాలం కాబూల్ నుంచి రావల్పిండికి తిరిగివచ్చినట్లు పాక్ రేడియో ప్రకటించింది.

బంగ్లాదేశ్‌కు తూర్పు జర్మనీ గుర్తింపు

న్యూఢిల్లీ, జనవరి 11:

బంగ్లాదేశ్ పీపుల్స్ రిపబ్లిక్‌కు జర్మన్ డెమొక్రాటిక్ రిపబ్లిక్ (తూర్పు జర్మనీ) దౌత్య రీత్యా గుర్తింపు అభింపజేసింది.

న్యూఢిల్లీలోని బంగ్లాదేశ్ దౌత్య సంస్థ అధిపతి శ్రీ హుమయూన్ రషీద్ చౌదరి, నేటి ఉదయం ఇక్కడ జి. డి. ఆర్. నిజే శాంగవంత్రి హోట్బెనిర్జర్ కలుసుకొన్నప్పుడు ఈ మేరకు ఒక సందేశం అందజేయబడింది.

తూర్పు జర్మనీ రాజ్యాధినేత శ్రీ వాల్టర్ ఉల్‌బ్రిట్ ప్రధానమంత్రి శ్రీ విల్లీస్టాప్, బంగ్లాదేశ్ అధ్యక్షుడు శ్రీ షేక్ ముజిబుర్ రహ్మాన్‌కు ఈ సందేశం పంపారు.

స్వదేశానికి తిరిగి వచ్చిన షేక్ ముజిబుర్ రహ్మాన్‌ను తూర్పు జర్మనీ వాయువు లిరు పురా అభినందిస్తూ, బంగ్లాదేశ్ పీపుల్స్ రిపబ్లిక్ అభివృద్ధిలో తమ కర్తవ్య నిర్వహణలో షేక్ సఫలత పొందాలని శుభాకాంక్షలు తెల్పారు.

డాక్టరు విన్టర్ ఢిల్లీలోని బంగ్లాదేశ్ దౌత్య సంస్థ అధినేతకు బంగ్లాదేశ్‌ను తమదేశం గుర్తిస్తున్నట్లు తెల్పే పత్రాన్ని అందజేస్తూ, షేక్ ముజిబుర్ రహ్మాన్ ఢాకాకు తిరిగి వచ్చిన అనంతరం ప్రపంచ రాజ్యాలకు చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకుని ఇ. డి. ఆర్. ఈ చర్య తీసుకున్నట్లు తెల్పారు.

దీనిని చరిత్రాత్మకమైన చర్యగా డా విన్టర్ అభివర్ణిస్తూ, విముక్తి పొందిన బంగ్లాదేశ్ ప్రజలకు, వారి స్వతంత్ర రాజ్యానికి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు లభించేందుకు ఇతర దేశాలు కూడా ఇలాంటి చర్యను తీసుకొనగలవని ఆశాభావం వ్యక్తం చేశారు.

బంగ్లాదేశ్‌ను గుర్తించిన దేశాలలో తూర్పు జర్మనీ మూడవది. ఇంతకు మునుపు భారత దేశం, భూటాన్ గుర్తించాలి.

బంగ్లాదేశ్‌ను జకర్తా గుర్తించే అవకాశం

జకార్తా, జనవరి 11 : పాకిస్తాన్‌నుంచి నిజంగా ప్రజాభిప్రాయాని కను గుణంగానే వేరుపడిపోయి బంగ్లాదేశ్ అవతరించింది అన్న నమ్మకం కలగగానే ఇండోనేషియా బంగ్లాదేశ్‌ను గుర్తించగలదు అని ఇండోనేషియా విదేశాంగ మంత్రి శ్రీ ఆదామ్‌మాలిక్ చెప్పారు.

బంగ్లాదేశ్ పరిణామాలను ఇండోనేషియా జాగ్రత్తగా పరికిస్తున్నది అని ఆదాం మాలిక్ అన్నారు.

ఇతర పార్టీలతో ఎన్నికల పొత్తును రాష్ట్ర కాంగ్రెస్ ఎన్నికల సంఘం పరిశీలిస్తోంది

తెలంగాణా విషయంలో మాత్రం కొంత వెసులుబాటు: ప్రస్తుత శాసనసభ్యులలో మూడవ వంతు మందిని తప్పించాలని కూడా నిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, జనవరి 11:

ఆంధ్రప్రదేశ్‌లో మొత్తంమీద కాంగ్రెస్‌పార్టీ ఏ ఇతర రాజకీయ పార్టీలతోను ఎన్నికల ఒప్పందాలనుగాని, సర్దుబాట్లుకాని చేసుకోదు. అయితే తెలంగాణా ప్రాంతంలోమాత్రం ఈ నిబంధనకు గట్టిగా కట్టుబడి వుండడం జరగకపోవచ్చు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి అధ్యక్షతన నేటి మధ్యాహ్నం ఇక్కడ జరిగిన ప్రదేశ్ ఎన్నికల సంఘం సమావేశం అనంతరం ఈ సూచన లభ్యమయింది.

అధ్యక్షుడు శ్రీ ఇస్మాయిల్, ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నలో ప్రదేశ్ ఎన్నికల సంఘానికి చెందిన 15 మంది సభ్యులు మార్చిలో రాష్ట్ర శాసనసభకు జరగనున్న ఎన్నికలకు అభ్యర్థుల నిర్ణయానికి మార్గదర్శక సూత్రాలను, ప్రచార విధానాన్ని ఖరారు చేసేందుకు ప్రధానమంత్రి గృహంలో మూడు గంటల పేపు సమావేశం జరిపారు.

ప్రస్తుత శాసనసభ్యులలో మూడింట ఒక వంతు మందిని తప్పించాలని, 15 శాతం నియోజక వర్గాలలో మహిళలను నియమించాలన్న విషయంలో కూడా మొత్తం మీద ఏకాభిప్రాయం కుదిరింది.

అయితే ఇక్కడ కూడా తెలంగాణా ప్రాంతీయ కాంగ్రెస్ సంఘం అధ్యక్షుడు, సి. జి. సి ఉపాధ్యక్షుడు శ్రీ టి. ఆంజయ్య ఈ నిబంధన వర్తింపచేయడం పట్ల కొన్ని మినహాయింపులు వ్యక్తం చేశారు. మంచి అనుభవం కల శాసన సభ్యులను తప్పించకుండా తన ప్రాంతాలలో వెనుకబడిన వర్గాలు, యువకులు, స్త్రీలు, కల్పించగలనని ఆయన చెప్పారు.

ప్రత్యేక తెలంగాణా ఉద్యమం సందర్భంలో ఆంధ్రప్రదేశ్ సమైక్యతకు కట్టుబడి వున్న మితవాద కమ్యూనిస్టుకు తెలంగాణాలో రెండు మూడు నియోజక వర్గాలు వదలి పెట్టాలని శ్రీ అంజయ్య సూచించారు.

వి. పి. సి. సి., ప్రాంతీయ సంఘం తమ

(మిగతా 2వ పేజీలో)

ఓడిపోయామనే సత్యాన్ని గుర్తించే ధీరత్వం అవసరం

పాక్ ప్రజలకు మంత్రి పీర్జాదా విజ్ఞప్తి: వెనుకటి ప్రభుత్వం అబద్ధాలు చెప్పినట్లు ఒప్పుకోలు

న్యూఢిల్లీ, జనవరి 11 : భారతదేశం చేతిలో పరాజయం పొందామన్న సత్యాన్ని, బంగ్లాదేశ్‌లో పాకిస్తానీ సైన్యం లొంగిపోయిందన్న సత్యాన్ని ప్రతిపాకిస్తానీ పౌరుడు దీరుడుగా ఎదుర్కొనాలని పాకిస్తాన్ రేడియో సమాచార శాఖ మంత్రి శ్రీ ఎ. హెచ్. పీర్జాదా నిన్న విజ్ఞప్తి చేశారు.

వెనుకటి ప్రభుత్వం ప్రజలకు అబద్ధాలు చెప్పిందని ఆయన ఇస్లామాబాద్‌లో పత్రికా విలేకరుల గోష్ఠిలో అంగీకరిస్తూ, ఇకనైనా పాకిస్తాన్ ప్రజలు యదార్థ విషయాలను దాచకుండా ఉండే ఉద్దేశ్యం పక్షి వైఖరిని అనుసరించరాదని హితవు చెప్పారు. ఈ గోష్ఠికి విదేశీ పత్రికా విలేకరులకు హాజరు కానివ్వలేదు.

యాహ్యాఖాన్ ప్రభుత్వం వార్తలపై కట్టుదిట్టమైన సెన్సార్ షిప్ విధించి, ప్రజలలో గందరగోళం, తేలిపోని భ్రమలు సృష్టించిందని శ్రీ పీర్జాదా ఆరోపించారు. పాకిస్తానీ వార్తా ప్రసార సాధనాలు కేవలం అభూత కల్పనలకు పాల్పడ్డాయనీ, అవి ఎంతమాత్రం విశ్వసించరానివనీ కూడా ఆయన అన్నారు.

ఢాకాలో ఇక కొన్ని రోజులలో పాకిస్తానీ సైనిక దళాలు లొంగిపోయే ముందు, అన్ని రంగాలలోనూ తమ సాయుధ దళాలు పురోగమిస్తున్నట్లు అప్పటి ప్రభుత్వం ప్రజలకు చెబుతూ వచ్చిన విషయం శ్రీ పీర్జాదా గుర్తు చేశారు. ఢాకాలో భారత సైనిక దళాలు ప్రవేశించడంలో తూర్పు రంగంలో పాకిస్తానీ దళాలు లొంగి పోయాయన్న వాస్తవ విషయం అందువల్ల ప్రజలు సమాయత్తమై లేరనీ, ఆ సర్దుబాటు పశ్చిమ రంగంలో కూడా పోరాటం నిల్చిపోయిందన్న వార్త జాతికి విభ్రాంతి కలిగించిందనీ ఆయన తెల్పారు.

శ్రీ భుట్టో అధికారంలోకి రావడంవల్ల దేశంలో అంతర్యుద్ధం నివారించబడిందనీ, పాకిస్తాన్ ఇకమీదట ఇలాంటి పోరాటాలు చేయరాదనీ కూడా శ్రీ పీర్జాదా అన్నారు.

నిషేధించిన విదేశీ పత్రికలకు అనుమతి

రావల్పిండి, జనవరి 11 : ఇదివరలో నిషేధించిన విదేశీ వార్తా పత్రికలను, మేగజైన్‌లను ఇప్పుడు దేశంలోకి అనుమతించనున్నట్టు సమాచార శాఖ మంత్రి శ్రీ అబ్దుల్ హఫీజ్ పీర్జాదా నిన్న ఇక్కడ తెల్పారు.

వార్తలపై సెన్సార్ షిప్ రద్దు అయినందున వార్తలు ఇప్పుడు ఇక్కడినుంచి విదేశాలకు వెళ్లడమేకాక, విదేశాలనుంచి పాకిస్తాన్‌కు అందుతున్నాయనికూడా ఆయన చెప్పారు.

విదేశీ పత్రికా విలేకరులు పంపే వార్తలపై సెన్సార్ షిప్ ఇక ఎంతమాత్రం ఉండదని అధ్యక్షుడు శ్రీ భుట్టో హామీ ఇచ్చారని దానితో వార్తలు తెలుసుకొనడానికి, సంపాదనికి పూర్తి అవకాశాలు ఉంటాయని శ్రీ పీర్జాదా అన్నారు.

పాకిస్తాన్ టెలివిజన్ నిన్న రాత్రి ఢాకాలో పాకిస్తానీ సైనిక దళాల లొంగుబాటును ప్రసారంచేసింది. పలువురు వ్యక్తులు టెలివిజన్ కేంద్రానికి టెలిఫోన్‌చేసి, నిరసన తెల్పారు.

ప్రధాని ఇందిరాగాంధి బంగ్లాదేశ్ పర్యటన

త్వరలోనే జరుగగలదని బంగ్లాదేశ్ అధ్యక్షులు షేక్ ముజిబ్ ప్రకటన

ఢాకా, జనవరి 11 : భారత ప్రధాని మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి బంగ్లాదేశ్ త్వరలోనే సందర్శిస్తారని బంగ్లాదేశ్ అధ్యక్షులు షేక్ ముజిబుర్ రెహమాన్ నేడు ప్రకటించారు.

తమ ఇంటివద్ద పత్రికా విలేకరులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ బంగ్లాదేశ్ అధ్యక్షులు శ్రీ ముజిబ్ శ్రీమతి ఇందిరాగాంధికి బంగ్లాదేశ్ సందర్శించమన్న ఆహ్వానం, విన్నాళ్ళుగానో మేము పంపాము. ఆమె ఈ దేశానికి రావాలని మేము కోరుకూనే వున్నామని త్వరలోనే రాగలరు అని ఆయన అన్నారు. రాష్ట్ర పక్షంలో తాలలోగానే తమ ప్రభుత్వం బెంగాల్ పంచాలనుకుంటున్నామని శ్రీ ముజిబ్ మరో పౌరి తమ కోరికను వ్యక్తంచేశారు. సర్వమత బెంగాల్ ప్రజాస్వామ్యవాదులు కోరుకుంటున్నారు. ఇందుకు ప్రజ కృతజ్ఞుడ అని ఆయన అన్నారు.

నేడు శ్రీ ముజిబ్‌ను కలుసుకున్న వారిలో ప్రధాన మంత్రి తాజుద్దీన్ అహ్మద్, అధ్యక్ష మంత్రి శ్రీ మంసూర్ అలీ కమ్యూనిస్టుల మంత్రి అబ్దుల్ అజీజులున్నారు.

నేడు శ్రీ ముజిబ్ తమ మంత్రివర్గంతో కూడా కలుసుకున్నారు. నేటి మంత్రివర్గ సమావేశంలో శ్రీ రెహమాన్ దేశ పరిస్థితులను తెలుసుకున్నారు. దేశంయొక్క స్థితిగతులను అర్థం తెలుసుకొని ఆయన ఒకటి రెండు రోజులలో దేశాధ్యక్షుడు ఎదుర్కొంటున్న అత్యవసర సమస్యలకు సంబంధించి పత్రికలకు కార్యక్రమాలను రూపొందిస్తారు.

ఈ రెండు మూడు రోజులు తమ సూచనలతో చర్చలు జరిపిన తరువాత దేశం లను సరించే విధానాలను రూపొందించనున్నట్లు వాటిని ప్రకటించగలమని బంగ్లాదేశ్ అధ్యక్షులు అన్నారు.

జానపద చిత్రాలలో మకుటాయమానంగా
మీ అందరి మనస్సులు ఆకట్టుకున్న
ఒక అపురూప చిత్రం
జనవరి 14వ తేదిన
సంక్రాంతి శుభాకాంక్షలు
అందజెయ్యటానికి
వస్తోంది!
డి.వి.యస్. పిక్చర్స్ వారి
గండికోట రహస్యం
నిర్మాత డి.వి.యస్. రాజు
దర్శకత్వం: బి.విఠలాచార్య
విజయ రికార్డ్

మా కుటుంబానికు మరియు శ్రేయోభిలాషులకు పేర గాంచిన
మా చేనేత వస్త్రములు అన్నింటిమీద
ప్రత్యేక రిబేటు
10%
సంక్రాంతి పండుగకై
తేది 4-1-72 నుండి 14-1-72 వరకు
ఇవ్వబడునని ప్రకటింప సంతసిస్తున్నాము.
మా ప్రత్యేక ఆకర్షణలు
మెర్సిరైజ్డ్ బెడ్‌షీట్లు, షర్టింగులు, ఎత్తుగల పొట్టిక ప్రకాశము గల దోమ తెరలు.
మా శ్రేష్ఠమైన వివిధ రకములైన వస్త్రములు సరసమైన ధరలలో అమ్మబడుచున్నవి. ఈ విషయం స్వయంగా గ్రహించేందుకై—ఆంధ్ర నలుమూలల నుండి రాష్ట్రములందు గల మా వివిధ ఎంపోరియములకు మరియు హైదరాబాద్ ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌నందున్న మా స్టాల్స్‌కు విచ్చేయండి.
ది ఎమ్మిగనూరు వీవర్స్ కో ఆపరేటివ్ ప్రొడక్షన్ & సేల్స్ సొసైటీ లిమిటెడ్
ఎమ్మిగనూరు పోస్ట్ (కర్నూలు జిల్లా—ఎ.పి.)

మాఅమ్మలు బలవంతంగా
నన్నీపెళ్లికి ఒప్పించింది
లేకపోతే చచ్చి
పోతానని
తెదిరించింది!
ఛీచి, ఆమాటవింటూంటే
సిగ్గుకో సిగ్గుస్తుంది!
పైగా బి.ఎ. చదివారు
సంప్రయోజనం!
జనవరి 14
ఉ. 9-54 గ
ఆటతో
ప్రారంభము
గోల్డెన్ జుబిలీ వారి
అత్తమ దిద్దిన కాపురము
VIJAYA

జాతీయ రక్షణ నిధికి
విరాళ మివ్వడంలో
మాకు తోడ్పడిన
ప్రేక్షక మహాశయులకు-
మాతో పాలుపంచుకున్న
పంపిణీ దారులకు-
థియేటర్ యజమానులకు
మా కృతజ్ఞతాభివందనాలు
మీ
చలం
ఆంధ్రదేశమంతటా బుల్లెమ్మ బుల్లోడు
విజయడంకా మ్రోగిస్తున్నారు!
ఫిలింస్
SUVARNA

యు. పి.
స్టేట్ లాటరీ
17 వ డ్రా
8-1-72 నాడు లక్నోలో
[illegible] 6వ డివిజన్ డ్రా నిర్వహించబడినది
1వ బహుమతి రు. 15,000 మరియు
[illegible] రు. 3500 (అన్ని సిరీస్
[illegible]) Q 212820
2వ బహుమతి రు. 5000 మరియు
[illegible] రు. 500
[illegible] P 650388
3వ బహుమతి రు. 500
(అన్ని సిరీస్‌లో రెండు)
[illegible] 750 N
[illegible] 48 Q
P 518099 Q 161
4వ బహుమతి రు. 100
(అన్ని సిరీస్‌లో అందు)
[illegible] 422 M 4474
[illegible] 397 N
[illegible] 1996 N 544
[illegible] 707 O
[illegible] 793 O
[illegible] 324 P
[illegible] 707 Q
[illegible] 689605 Q
[illegible] ప్రేమికులను ముందుగా సం[illegible]
[illegible] ప్యాక్షుగా సరిచూడుగలరు.
[illegible] నిబంధనలకు సంబంధించి [illegible]
[illegible] ప్రకటించబడినవి
[illegible] ఉత్తరప్రదేశ్ స్టేట్ లాటరీ
[illegible] మాత్రమే.
డైరెక్టర్ ఆఫ్ స్టేట్ లాటరీస్,
ఉత్తరప్రదేశ్.

తపాలా శాఖ
పి. ఎస్. జి ఆంధ్రప్రదేశ్
రిజిస్టర్ స్టేషన్ అసిస్టెంట్స్
రిక్రూట్‌మెంట్
ఖాళీల సంఖ్య : రిజర్వు కానివి—41; [illegible] కులములు—8, షెడ్యూల్డు [illegible]—5, మరియు మాజీ సర్వీస్‌మెన్—6.
[illegible] రు. 150—5—160—8 [illegible]—ఇబి—8—280—10—300
[illegible] యిష్టపడగల అభ్యర్థులు.
[illegible] తేది 1—7—1971నాటికి [illegible] మరియు 24 యేండ్లు. (ఎస్‌సి/ఎస్‌టి [illegible] వయోపరిమితి 29 యేండ్లు. [illegible] నిర్వర్తించుటకు 27 మరియు వారి [illegible] కులములకు చేర్చబడిన వయసునవకు [illegible]: (ఎ) ఫిజిక్సు మరియు [illegible] ఇంటర్మీడియెట్ స్థాయి లేక అందుకు [illegible] పరీక్ష లేక (బి) ఫిజిక్సు మరియు [illegible] మాడు యేండ్ల డిగ్రీ కోర్సు [illegible] మొదటి యేడాది విజయవంతముగా [illegible] లేక (సి) కేంద్రప్రభుత్వము వారిచే [illegible] ఇంజనీరింగ్ డిప్లమాలో [illegible] ఒకటి లేక (డి) ఫిజిక్సు మరియు [illegible] ఇంజనీరింగ్ కోర్సు వలయవంత [illegible] ముగించు.
[illegible] అభ్యర్థులు ఎస్‌సి/[illegible] [illegible] మాజీ సర్వీస్‌మెన్‌కు గల [illegible] ప్రకారము [illegible] అనగా 200 మరియు విజయవం[illegible] చేయబడినట్లు హెచ్చు విద్యార్హతలు [illegible] క్రిందకు యిస్తబడు బోర్డు [illegible] ప్రకటించబడినవి [illegible] ప్రకటించబడిన క్రమము పాటించి— [illegible] అర్హులైన మాజీ [illegible] మరియు [illegible] ఎంప్లాయిమెంటు [illegible] రాజధాని నాబినీలువారా [illegible] మాత్రమే.
దరఖాస్తు ఫారములు సమర్పించు [illegible] తేది సాధారణ నమూనాలు: పోస్టు [illegible] 24—1—1972 మరియు వ్యయ [illegible] 31—1—72 తేదీ వరకు. దర[illegible] అందుకొనుటకు కడపటి తేది : 3-2-1972
[illegible] ఫారములు పొందగోరువారు [illegible] మాస్టర్ జనరల్ (ఆర్‌టిఇ సెక్షన్) [illegible], హైదరాబాద్-1 వారి ఆఫీసునుండి [illegible] ఒకటికి రు. 5/— (ఎస్.సి./ఎస్.టి. [illegible] రు 1—25) పోస్టల్ రశీదుద్వారా [illegible] మాత్రమే చెల్లించి పొందవలెను. ఎం. వోలు/[illegible] అంగీకరింపబడవు. పోస్టుద్వారా [illegible] అభ్యర్థనలతో కూడా 23 సెం[illegible] 10 సెంటీ స్టైజ్ కవరుమీద స్వంత [illegible] వ్రాసి జతపర్చవలెను. (R&E [illegible]/71) davp 710(733)71.

కావలెను
రిక్రెడ్ తయిన తెలుగు పండితులు, సెకండరీ గ్రేడు టీచర్లు కావలెను. ప్రిన్సిపాల్, లిటిల్ ఫ్లవర్ స్కూల్, మదినేనుల్లి (సి.ఒ.), కృష్ణాజిల్లాకు అప్లై చేయవలెను.

ట్రేడ్ మార్కు
ట్రేడ్ మార్కులు, పేటెంట్లు, డిజైనులు, పేర్లు, కాపీరైట్లు వగైరా గవర్నమెంట్ రిజిస్ట్రేషను నిమిత్తము సంప్రదించండి.
BELTT CONSULTANTS
Hanumanpet, Vijayawada—3.

ఏజెంటులు కావలెను
ఈ క్రింది ఊళ్లలో అత్యుత్పత్తికి దివ్యౌషధి, పత్రిత వారపత్రిక, మరియు భారతదేశపు వారికి అంత బాధ్యతపై విక్రయించుటకు ఏజెంట్లు కావలెను.

ఊరు	జిల్లా
ఇంకొల్లు	— గుంటూరు
ప్రత్తిపాడు	— "
కురిచేడు	— "
మొగల్తూరు	— పశ్చిమ గోదావరి

మేనేజరు, ఆంధ్రపత్రిక

పాలసీలు పోయినవి
లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (1956 ఎల్. ఐ. సి. చట్టము క్రింద స్థాపితము) హైదరాబాద్ డివిజనల్ ఆఫీసు. శ్రీ కనుమల మల్లారెడ్డి, ప్లేట్ మర్చంట్, రామలక్ష్మమ్మపేట, మార్కాపురం పోస్టు, కర్నూలు జిల్లా వారి జీవితముపై ఆంధ్ర ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్, మచిలీపట్నం వారిచేతను మరియు మాచేతను వ్రేయబడిన నిమిత్తము నెం. 75110042 మరియు. నెం. 12750818 రు గల పాలసీలు పోయినట్లు నోటీసు వచ్చినందున ఈలోపునుండి ఒకనెల రోజులలోగా మాకు ఎట్టి ఆక్షేపణలు రానిచో డూప్లికేటు పాలసీలను జారీ చేయగలము.
(సం) వి. శ్రీనివాసన్
సీనియర్ డివిజనల్ మేనేజరు
హైదరాబాద్, తేది 11—1—72

హోమియోపతి
హోమియోపతి డాక్టరుగా రిజిస్ట్రేషన్ పొందుటకై ఇల్లిమి తేదీలలో వ్రాయబడి Board of Homeopathic Practitioners Punjab, Fazilka(Punjab)

మిలిటరీ ఇంజనీర్ సర్వీస్
ఈ క్రింద వివరించిన పనులకు తమ పేర్లు నమోదు చేసుకుంటూ, ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్, మరియు కాంట్రాక్టర్లు, మరియు గవర్నమెంటు ఇంజనీరు, పోస్టు సెలెక్షన్ గ్రేడ్ మద్రాసు వారిచే తేదీ 17—1—72 వరకు మెంబర్లు జారీ చేయబడినట్టి దరఖాస్తులు అందుకొనబడును.
1. మద్రాసు పోర్టు ట్రస్టులో [illegible] యందు లోపల్సువుగల [illegible] భవనములకు అమర్చుటకు [illegible] వలసిన సామగ్రులు — ఎస్టిమేటు విలువ రు. 1,80,000
2. మద్రాసు పోర్టు ట్రస్టులో [illegible] చెన్నై పున గల మిలిటరీ [illegible] మరకు అమర్చుటకు [illegible] వలసిన సామగ్రులు — ఎస్టిమేటు విలువ రు. 1,07,000
ఎంప్లాయిమెంటు రిజిస్ట్రేషను కాంట్రాక్టర్లు తమ దరఖాస్తులతో తాము [illegible] డిపాజిట్ డాక్యుమెంటులు ఎప్లాయిమెంటు [illegible] తెలుపు మరియు కాంట్రాక్టు [illegible] ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేట్లు మరియు వారు గడచిన రెండు యేండ్లలో చేసిన పనులయొక్క వివరములు, [illegible] పనులు తీసికొనియున్న అధికారుల హోదా వివరములు జతపర్చి సంపవలెను. పైన [illegible] చెల్లించవలసిన ఎర్నెస్టు డిపాజిట్ 1 వ అయిటమునకు రు. 9000 2 వ అయిటమునకు రు. 5000 ఈ డిపాజిట్లును ఎంఇఎస్ వద్ద స్థాయింపు సెక్యూరిటీలేని కంట్రాక్టర్లు చెల్లించాలి.

చంద్రపూర్ స్పెషల్ ఫారెస్ట్ డివిజన్,
వేలం అమ్మకము
అడవిల్లి డిపో వద్దకు సేకరించబడిన కలపను లాట్లువారీగా అడవిల్లి డిపో వద్ద 1972 జనవరి 27 మరియు 28 తేదీలలో ఉ 11 గంటల నుండి బహిరంగ వేలము ద్వారా విక్రయించబడునని యిందు మూలముగా అందరికి తెలియపర్చడమైనది.

వ.నెం.	వివరములు		డిపో	సుమారుపరిమాణం
1.	డిపో లాట్లలో గుండ్రటి టేకు దుంగలు.	కొత్త అడవిల్లి		66 ఘ.మీ
2.	డిపో లాట్లలో మేలురకపు ఇంజిలి	— డిటో—		1680 ఘ.మీ
3.	టేకు దూలములు	— డిటో—		4214 ఘ.మీ

ఇతర అన్ని వివరములను డి. ఎస్. ఒ. స్పెషల్ ఫారెస్టు డివిజన్, చంద్రపూర్ వారి నుండి అన్ని పని రోజులలో పొందవచ్చును. లేదా ఆర్. ఎస్. ఒ. అడవిల్లి కాంప్‌వారి నుండి కూడ తెలుసుకొనవచ్చును.
(సం.) కె ఎస్. కిష్టి,
డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్,
స్పెషల్ ఫారెస్టు డివిజన్, చంద్రపూర్.

చిత్తూరు జిల్లాలో కాంగ్రెస్ వర్గాల తగాదా

పార్టీ మంటలు విడిపోతాయని తిమ్మారెడ్డి వర్గీయులచే రాష్ట్ర కాంగ్రెస్‌కు హెచ్చరిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 11 : చిత్తూరు జిల్లా కాంగ్రెసు తాత్కాలిక సంఘానికి తాము ఇచ్చిన 29 పేర్లు ప్రదేశ్ కాంగ్రెసు అనాదరంచకపోయినట్లయితే తాము కాంగ్రెసునుంచి విడిపోతామని మాజీమంత్రి శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి, జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ వారణాసి రామస్వామిరెడ్డి వర్గం ప్రదేశ్ కాంగ్రెసు నేతలను నిన్న బెదరించినట్లు అభిజ్ఞ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

చిత్తూరుజిల్లా కాంగ్రెసులో మూడు వర్గాలు ఉన్నాయి. శ్రీ తిమ్మారెడ్డి, శ్రీ రామస్వామిరెడ్డి వర్గం ఒకటి, మంత్రి గోపాలనాయుడు వర్గం ఒకటి, పాత కాంగ్రెసు నాయకుడు శ్రీ చెంగల్వరాయనాయుడు వర్గం ఇంకొకటి.

శ్రీ చెంగల్వరాయనాయుడు వర్గం అభివృద్ధి నిరోధకవైన వర్గమని, అసలువారిని మరల కాంగ్రెసులోనికి చేర్చుకున్నట్లు రాష్ట్ర కాంగ్రెసులో దాఖలా ఎక్కడా లేదని, వారికి అసలు ప్రాతినిధ్యపే ఇవ్వరాదని, జిల్లా పరిషత్తు అధ్యక్షుని వర్గం వాదిస్తున్నది. అఖిలభారత కాంగ్రెసు వీరిని ఢిల్లీలోనే పార్టీలో చేర్చుకొన్నదని, వారికి తగినన్ని సీట్లు ఇవ్వాలని, ప్రదేశ్‌కాంగ్రెసు నాయకులు తెలియజేశారు. మొదట ఆరు స్థానాలు ఇవ్వమని చెప్పినప్పుడు, ఆ వర్గము అయిదు స్థానాలు వ్యవధానికి తుదకు అంగీకరించినదట. అయిదు స్థానాలు యిస్తామనే పరికి పదిస్థానాలు వరకు వారికి ఇస్తేగాని అసలు పేరు ప్రకటించమని ప్రదేశ్‌కాంగ్రెసు నాయకత్వము చెప్పిందని జిల్లా పరిషత్తు అధ్యక్షుని వర్గం వాదంగా ఉంది.

మంత్రి శ్రీ గోపాలనాయుడు వర్గం కొన్ని పేర్లు ఇవ్వడమేగాక రెండు వర్గాలకు మధ్య సామరస్యానికి యత్నం చేసింది. శ్రీ గోపాలనాయుడువర్గం శ్రీ చెంగల్వరాయనాయుడు వర్గముతో చేరిపోయిందని, చివరకు వారిద్దరూ ఒకటేనని, ప్రత్యర్థి వర్గం ఆలోచనగా ఉంది.

జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ రామస్వామి రెడ్డి ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్‌కు 29 మంది సభ్యుల పేర్లతో తమ జాబితాను ఇచ్చివేశారు. అంతేకాక గత ఎన్నికలలో ప్రధానమంత్రిని అవమానపరిచేలా ప్రచారం చేసిన శ్రీ చెంగల్వరాయనాయుడు వర్గానికి ప్రాతినిధ్యం రాష్ట్ర నాయకత్వము ఇవ్వకుండా చూడాలనిఅఖిల భారత కాంగ్రెసుకు విజ్ఞప్తి కూడా చేశారు. దానిపై కాంగ్రెసు కార్యదర్శి శ్రీ శంకర్ హయూల్ శుక్లాతమను సంప్రదించాడేచిత్తూరు జిల్లా పేర్లు ప్రకటించవద్దని చెప్పారని తెలుస్తున్నది.

ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల సంఘసభ్యుడు శ్రీ తంబుర బాలకృష్ణయ్య (యం. పి. ఈ తగాదాలో జోక్యం చేసుకొని మధ్యవర్తిత్వాన్ని నడుప యత్నింతగా, అది విఫలం అయింది.

కడప జిల్లాలో

కడపజిల్లా సంఘ నిర్మాణం అంత సులభంగా జరిగే విషయం కాదని ఏదో పెద్ద దొమ్మీ జరిగినంత పని అవుతుందని ప్రదేశ్‌కాంగ్రెసు నాయకులు భావించారు. ఆ భయానికి కారణం లేక పోలేదు.

ఇప్పుడు మంత్రిగా వున్న శ్రీ పి. జనిరెడ్డిని జిల్లా పరిషత్తు అధ్యక్ష పదవి ఎన్నికలప్పుడు కాంగ్రెసు వక్షం నుంచి అధ్యక్షునిగా ఎన్నుకుంటామని అప్పటి ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డికి జిల్లా నాయకులు మాట ఇచ్చారు. కాని రేపు ఎన్నిక అనగా పరిస్థితి తారుమారు అయింది. అప్పటికి కొన్ని నెలల క్రితమే ఎన్నికైన శ్రీ డి. సూర్యనారాయణ రెడ్డినే జిల్లా పరిషత్తు అధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగింది. అప్పటివరకు తగాదాపడిన శ్రీ సూర్యనారాయణరెడ్డివర్గం, శ్రీ ఆది నారాయణరెడ్డివర్గం ఆ ఎన్నికలో ఏకమై పోయాయి.

ఆంధ్రప్రదేశ్ జిల్లా పరిషత్తు అధ్యక్షుల ఎన్నికల సందర్భంలో కాంగ్రెసు పక్ష అభ్యర్థులుగా ఎన్నుకుంటామనే ఖమ్మం జిల్లానుంచి శ్రీ లక్కినేని నరసయ్య పేరు, కడపజిల్లా నుంచి శ్రీ పి. జనిరెడ్డి పేరు చెప్పిన అయా జిల్లాల నాయకులు ముఖ్యమంత్రి మాటయే శాసనమై చెల్లుతున్న రోజులలో వారికి ఎదురు తిరిగి వ్యవహరించడం అవసరమైనట్లే కనిపించింది. అప్పుడు జిల్లా పరిషత్తు అధ్యక్ష పదవిమీద ఉండదని, రాకపోయినా శ్రీ పి. జనిరెడ్డి ఇప్పుడు ఆ జిల్లానుంచి మంత్రిగా వున్నారు.

శ్రీ జనిరెడ్డికి శ్రీ బ్రహ్మానందరెడ్డి తన మంత్రివర్గంలో ఒకప్పుడు మంత్రి పదవి ఇవ్వాలని అనుకున్నా, ఆ జిల్లాలో వారి ప్రత్యర్థులే శ్రీ జనిరెడ్డికి అడ్డుపడుతూ వచ్చారు. ఇప్పుడు ఆ జిల్లా సంఘ నిర్మాణ వ్యవహారం మంత్రి జనిరెడ్డి, జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ సూర్యనారాయణ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ దిబ్బారెడ్డి, శ్రీయుతులు వై. ఆదినారాయణరెడ్డి, పాలా వెంకటసుబ్బయ్య గార్లకు అప్పగించారు. ఒక్కొక్కరికి అయిదేసి సభ్యుల చొప్పున మంత్రి చెప్పిన మనిషికి అధ్యక్ష పదవి ఇవ్వడానికి కూడా అంగీకారం కుదిరింది. 26 పేర్లు కాక మరో మూడు పేర్లు ప్రదేశ్ కాంగ్రెస్ నాయకత్వం వివిధ వర్గాలకు ప్రాతినిధ్యం ఇచ్చే పేరిట చేర్చింది. ఈ సంఘంలో మంత్రి శ్రీ జనిరెడ్డి తాలూకా మనుష్యులే చివరకు హెచ్చుగా వచ్చారని రాజకీయవర్గాల వారు వ్యాఖ్యానిస్తున్నారు. దొమ్మి అవుతుందని ఆనుకున్నటువంటి భయం సతికాదని, పాతిక నిముషాలలోనే ఆ వ్యవహారాన్ని మంత్రి శ్రీ జనిరెడ్డి చాకచక్యంగా సర్దుబాటు చేశారని చెప్పుకుంటున్నారు.

ఖమ్మం జిల్లాలో

ఖమ్మంజిల్లా తగాదా మంచి రసకందాయ పట్టులో పడింది. పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి తేళ్ల లక్ష్మీకాంతమ్మ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ మహమ్మద్ఇస్మాయిల్‌కు ఒక జాబితాను ఇవ్వడానికి యత్నించగా వారి ప్రమేయం బాగుండదని అధ్యక్షులు వారించారని ఒక వదంతి వినిపించింది. ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఇస్మాయిల్ మాజీ—మంత్రి శ్రీ వెంగళరావును పది పేర్లు, డాక్టర్ మర్రి చెన్నారెడ్డిని పది పేర్లు, మంత్రి సిద్దారెడ్డిని జిల్లాపరిషత్తు అధ్యక్షులను మరి పది పేర్లు ఇవ్వమని కోరినట్లు చెబుతున్నారు. శ్రీ వెంగళరావు, శ్రీ చెన్నారెడ్డి వెంటనే పేర్లు ఇచ్చివేశారట. తమను ఒక వర్గం నాయకుడుగా ప్రదేశ్ కాంగ్రెస్ నాయకత్వం జమకట్టడం బాగుండలేదని పది పేర్లు ఇవ్వడంతో శ్రీ సిద్దారెడ్డి తృప్తి పడక మిగతా 21 పేర్లు, అనగా మొత్తం 31 పేర్లు జాబితా ఇచ్చి వేశారు. పది పేర్లు మాత్రమే ఇవ్వడానికి ఆయన ఇష్టపడలేదు. ఆయన ఇచ్చిన 31 పేర్లలో తన వర్గం, జిల్లాపరిషత్తు అధ్యక్షుని వర్గం, శ్రీ బొమ్మకంటి సత్యనారాయణవర్గం, శ్రీ వెంగళరావువర్గం, డాక్టర్ చెన్నారెడ్డివర్గం పేర్లు కూడా వున్నాయని అంటున్నారు.

ప్రదేశ్ కాంగ్రెస్ వద్ద శ్రీ సిద్దారెడ్డి, శ్రీ వెంగళరావు, డాక్టర్ చెన్నారెడ్డి, శ్రీ బొమ్మకంటి సత్యనారాయణరావు గార్లకు చెందిన వర్గాలు సమర్పించిన పేర్లస్లీ వున్నాయని ప్రదేశ్ కాంగ్రెస్ కార్యాలయం గుర్తించిన అధికార పత్రాలనుంచి కొందరు నాయకులు ఉదాహరిస్తున్నారు. మరి కొందరు నాయకులు తమ జిల్లాలనుంచి తొమ్మిది వర్గాలకు పేర్లు ఇచ్చారని చెబుతున్నారు. అందులో పైన ఉదాహరించిన వర్గాలు కాక అదనంగా పార్లమెంటు సభ్యురాండ్రు శ్రీమతి లక్ష్మీకాంతమ్మ, శ్రీమతి రాధాబాయి, శ్రీ గోగినేని సత్యనారాయణరావు, శ్రీ చెన్నారెడ్డివర్గానికి చెందిన శ్రీ సీతారామయ్య, శ్రీ విశ్వనాథంగార్ల వర్గాలు వున్నాయి.

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులైన తమ జాబితాలు దృష్టిలో కి తీసుకోలేదని కొందరు సర్వసాధారణంగా ఫిర్యాదు చేస్తున్నప్పుడు తాము గుర్తించి, నిర్దేశించిన నాయకుల జాబితానే తాము లెక్కలోకి తీసుకుంటామని ఆయన నిక్కచ్చిగా చెప్పినట్లు తెలుస్తున్నది.

ప్రస్తుత జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ లక్కినేని నరసయ్య పేరునే ప్రదేశ్ కాంగ్రెస్ నాయకులు మంత్రి శ్రీ సిద్దారెడ్డికి సూచించినప్పుడు, అది వారికి పచ్చివెలక్కాయ గొంతునుపడినట్లు అయిందని ప్రదేశ్‌కాంగ్రెస్ సన్నిహిత వర్గాల వారు చెబుతున్నారు.

కరీంనగర్ జిల్లాలో

కరీంనగర్ జిల్లా సంఘ నిర్మాణం ముఖ్యమంత్రి శ్రీ నరసింహారావు ఇష్ట ప్రకారమే జరుగుతుంది. ఆయన జిల్లాలోని ప్రముఖులందరిని సంప్రతించారు. ఆ జిల్లా వారి జిల్లాయే కనుక ఎప్పుడు పడితే అప్పుడు పేర్లు ఇచ్చివేయ మన్నారని చివరివరకు వుంచారని చెబుతున్నారు.

కర్నూలు జిల్లాలో రాజి

కర్నూలు జిల్లాలో తాత్కాలిక సంఘ అధ్యక్ష పదవికి మాజీ శాసన సభ్యుడు శ్రీవం. వి. సుబ్బారెడ్డి అయినట్లయితే ఒప్పుకుంటామని జిల్లాలోని మాజీ అర్థిక మంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డి వర్గం, ఉపముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి వర్గం సుముఖత చెల్లడించినట్లు తెలుస్తున్నది.

కర్నూలుజిల్లా నాయకులంతాకలసికూర్చుని జిల్లా సంఘ నిర్మాణంలోనే కాక శాసనసభకు పోటీచేసే స్థానాల సందర్భంలో కూడా ఒకే త్రాటిపై నిలబడితే బాగుంటుందని ముఖ్యమంత్రి, ప్రదేశ్‌కాంగ్రెస్‌అధ్యక్షులు ఉభయ వర్గాలకు సలహా యిచ్చారు.

ఉభయవర్గాల ప్రతినిధులు కూర్చుండగా అందరూకలసి ఒక జాబితా ఇస్తే బాగుంటుందని ఉపముఖ్యమంత్రి శ్రీ సుబ్బారెడ్డి సూచించారని, మాజీ—మంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డి ఎవ్వరి జాబితావారు ఇస్తే ప్రదేశ్ కాంగ్రెస్ ఒక సంఘాన్ని ఏర్పాటు చేయడం వీలుగా వుంటుందని చెప్పినట్లు తెలుస్తున్నది.

శ్రీ విజయభాస్కరరెడ్డి జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ లక్ష్మీకాంతరెడ్డివర్గంఒక్కటే పేరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి శ్రీవం. వి. సుబ్బారెడ్డి పేరునుసూచించగా ఉపముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి, ఎన్నికయ్య సంఘ సభ్యుడు శ్రీ కె. బి. నరసిమ్హ బక్కిటేగా వున్నవర్గం చొయకులాలోకి వెంటనే ప్రోగ్రెసు వాస్తవ్యుడు శ్రీ శేషన్నపేరునుసూచించారు. శ్రీ సుబ్బారెడ్డిపేరును ఉపముఖ్యమంత్రివర్గం కార్యదర్శి పదవికి సూచించారని అధ్యక్ష పదవికి శ్రీ సుబ్బారెడ్డి పేరును చివరకు ఉపముఖ్యమంత్రి వర్గం ఆమోదించినట్లు తెలుస్తున్నది. అధిష్ఠాన వర్గం జోక్యం చేసుకొని, వెనుకబడిన జాతివారికి ఈ పదవి ఇవ్వాలంటేతప్ప శ్రీ వం. వి. సుబ్బారెడ్డి అధ్యక్షులు అవుతారని అనుకుంటున్నారు.

సభ్యులుగా దాదాపు 30 మంది పేర్లతో సైగా మాజీ అర్థిక మంత్రివర్గం ఇచ్చగా ఉపముఖ్యమంత్రివర్గం పాతిక పేర్లవరకే ప్రదేశ్‌కాంగ్రెస్ అధ్యక్షులకు సమర్పించారు.

ఈ రెండు వర్గాల నాయకులునిన్నను ముఖ్యమంత్రిని, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులను కలుసుకున్నారు. ఈ జిల్లా తగాదా కూడా ఢిల్లీదాకా వెళ్ళింది.

వ్యాఖ్యలు-విమర్శలు

ప్రతిజిల్లాలోను అయావర్గాలు తమ బలాన్ని బట్టి ప్రాతినిధ్యం వచ్చిందని ప్రదేశ్ కాంగ్రెస్‌కు పేర్లజాబితాలు యిచ్చినప్పుడు భుజాలు ఎగరవేసుకున్నాయి. తుదకుముగ్గురు సభ్యులనుంచి పదిమంది సభ్యులవరకు అయా జిల్లాల అవసరాలనుబట్టి పదికిట్టు రాళ్ళుగా ప్రదేశ్‌కాంగ్రెస్ వేసిన అదనపు సభ్యులపేర్లు కనిపించడంతో వారి ఉబలాటం చల్లారింది. అల్పసంఖ్యాకవర్గాల వారు తమకు అధిక ప్రాతినిధ్యం ఏమన్నందని పరితపిస్తున్నారు.

సంఘాలలో వేసిన వారి చిరునామాలు కూడా తెలియవని, ఎప్పుడూ వినని పేర్లు కూడా పైకి తత్వి చేర్చారని, ఇంతవరకు అధికారం అనుభవించినవర్గం వారి ఆరోపణగా వుంది. సామ్యవాద వ్యవస్థ లవుకికి రాజ్యస్థాపన పతితజన సమున్నతరణకు కంకణం కట్టుకున్న కాంగ్రెస్ ఇంకనీ ఒకటి రెండు కులాల వారికి అధిపత్యానికి అడుగులకు మడుగులొత్తుతు దాసోహం అనే పరిస్థితి పోయిందనీ, సమసమాజ స్థాపనకు విదర్శనమే ఈ సంఘాల ఏర్పాటు అని ప్రదేశ్ కాంగ్రెస్ నాయకత్వం చెబుతున్నది.

శ్రీ బ్రహ్మానందరెడ్డి

ప్రదేశ్ కాంగ్రెస్ నాయకులు ఎన్నికల సంఘసభ్యులతో నిన్న ఢిల్లీవెళ్ళారు. ఇక్కడ వున్నవారు కేంద్రకాంగ్రెస్ ఎన్నికల సంఘ సభ్యుడైన శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డినిన్నను—నేడు కలుసుకుని క్రొత్త సంఘాల నిర్మాణముపై తమ తమ అభిప్రాయాలు తెలుపుకుంటున్నారు. శ్రీ బ్రహ్మానందరెడ్డి ఈ నెల 21వ తేదీలు కాంగ్రెస్ అభ్యర్థులకు నిర్ణయించడానికి ఢిల్లీలో జరిగే కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల సంఘ సమావేశాలకు హాజరు అవుతారు. జనవరి నెల ఆఖరు వరకు అక్కడ వుంటారు.

హైదరాబాద్ సిటీకాంగ్రెస్

ప్రదేశ్‌కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ మహమ్మద్ఇస్మాయిల్, హైదరాబాద్ సిటీ అడ్‌హాక్‌కాంగ్రెస్ కమిటీ సభ్యుల 91మంది పేర్లు ప్రకటించారు.

అధ్యక్షులు : శ్రీ బి. రామదేవ్, ఉపాధ్యక్షులు : శ్రీమతి రోడామిస్త్రి (మాజీమంత్రిణి) శ్రీ మహంకాళి, శ్రీ గడ్డంపల్లయ్య, కార్యదర్శులు : శ్రీ డి. ప్రతాపరెడ్డి, శ్రీ ఎస్. బాలయ్య, శ్రీ సిరబత్‌ఆన్వారి, కోశాధికారి: శ్రీ ఎస్. శ్రీనివాసరెడ్డి

సభ్యులు : శ్రీయుతులు శంకరసింగ్, శ్రీ కన్నన్‌దూత్, బి. కృష్ణ, చంద్రశేఖరరెడ్డి మహమ్మదుద్దీన్‌అహమ్మద్, శివప్రసాద్, చంద్రపాల్‌రెడ్డి, కాశీరావ్, పి. స్వామి, కె. ఎస్. నారాయణ, రామదాస్, సాలిక నాగేందర్, ఎస్. ఆర్. శ్యామరావు, ఎ. శ్రీరాములు, బి. మాధవరెడ్డి, ఎ. రాజలింగయ్య, రామానంద గుప్త, కృష్ణస్వామి, ఎ.శంకరరావు, డి.రాప్‌లాల్ నాగేశ్‌కృష్ణ, యూదవరావు, సయ్యద్ రహమ్ముల్‌తఖీ, ఎస్. యాదగిరి, శ్రీమతి సరోజిని పుల్లారెడ్డి, కె. కొండారెడ్డి, వి. వేణుగోపాల్, ఎస్. ఎ. బషీర్, ఎస్. ఎ. మనోహర్, కె. గౌతయ్యగుప్త, ఖాదిర్‌ఖాన్, లక్ష్మీనారాయణ యాదవ్, సి. ఆర్. కృష్ణ, కొయ్య, సత్యనారాయణ, అబ్బగోనీ, ఎ.ర. సత్యనారాయణ, బనార్జీలాల్‌గుప్త, బి. ఎస్. రాజు, ఎస్. ఆర్. వెంకటేశం, అబుయూసుఫ్, ఎస్. ఇంద్రసేన్‌రెడ్డి, కమునాథరావు, హరిశ్చంద్రర్, డాక్టర్.విఠల్‌రావు, ఎ. రాములు, శ్రీరాములు(మాజీఎం.పి. ఎస్.) బి. బాలకిషన్, ఎస్. ఎస్. రామస్వామి, ఎస్. ఎ. ఖాన్, బల్‌రాజ్, సుదర్శన్, జనార్దన రెడ్డి, కె. తులసిరామ్, టి. గోవిందసింగ్, శ్రీమతి శాంత, శ్రీమతి అబిదబేగ్(గ్రేమా), బి. శ్రీరాములు, దీప్‌లాల్‌చేబాన్, పి. రామస్వామి, అక్బర్‌హుస్సేన్ (బి. ఎస్. టి.యు.సి.) ఎస్. స్వామి ఎస్. బి. కుమార్, డాక్టర్.కె. లోటాంద్రం, కె. వెంకటేశ్వరరావు, పి. సాంబశివరావు, కె. ఆర్. వీరాస్వామి, ఇ. రాజయ్య, కొజ్జం నరసింహులు, శ్రీరాములు కానీ (సికింద్రాబాద్), నందిరెడ్డి (వకీల్), బాడ్డు వీరాస్వామి, నరహరిరావు, అక్బర్‌ఆలీఅన్వారీ, శ్రీమతిఖతిజాఆలంఖాండ్‌మీర్, శ్రీమతి గ్రేసీ నీలి, కె. వి. వెంటయ్య, ఎస్. రామయ్య (హరిజన్), సి. నారాయణ, డి. వి. జేవెంకట్, సుధేంద్రజింగ్, గోవిందాచారి, పి. వైశ్యయ్య (కోదాడ్)

—:o:—

చలిగాలులవల్ల బీహార్‌లో 28 మంది మృతి

పాట్నా, జనవరి 11: గత పది రోజులుగా బీహార్‌లో వీస్తున్న చలిగాలుల వల్ల ఇంత వరకు 28 మంది మరణించినట్లు తెలిసింది.

బంగ్లాబంధు నిరాడంబరత్వం

ఢాకా, జనవరి 11 : బంగ్లాదేశ్ అధ్యక్షుడు షేక్ ముజిబుర్‌రహమాన్ అన్ని హంగులతోను ఆధునిక వీశర్యాలతోనూ ఉన్న అధ్యక్షుని నివాస భవనాన్ని వదలిపెట్టి ఒక సాధారణమైన అద్దె ఇంట్లో మకాం పెట్టారు. తమకు ఈ ఆడంబరం, అట్టహాసం నచ్చదని ఆయన చెప్పారు. మామూలుగా కనపడే ఈ అద్దె ఇంట్లో షేక్ తమ కుటుంబంతో ఉంటున్నారు. ఈ ఇల్లు మధ్యతరగతి కుటుంబీకుల ఇళ్ల మధ్య ఉన్నది.

ధన్మండి ప్రాంతంలో ఉన్న ఈ ఇంటికి ఎదురుగా ఉన్న ఇంట్లోనే శ్రీమతి ముజిబ్ రెహమాన్, ఆమెపిల్లలు బందీలుగా ఉన్నారు.

బాహత్‌పై ప్రతీకారానికి సైగాన్ యత్నం

దక్షిణ వియత్నాం నుంచి భారతీయులందరిని బహిష్కరించాలని విదేశాంగ మంత్రి సూచన

సైగాన్, జనవరి 10: హనోయ్‌తోరాయబారి స్థాయి సంబంధాలు ఏర్పాటు చేసుకోవాలన్న మ్యాడిల్లీ నిర్ణయానికి ప్రతీకారంగా వియత్నాంనుంచి భారతీయు లందరిని బహి

అన్ని రంగాలలో యువకులకు సరి అయిన ప్రాతినిధ్యం

బందరుసభలో శ్రీ బ్రహ్మానందరెడ్డి సూచన

(స్వకీయ విలేఖరి)

బందరు, జనవరి 11: కాంగ్రెసు పార్టీ పురోభివృద్ధిలో యువకులను ఆకట్టుకోవాలని, వారికి మంచి శిక్షణ ఇవ్వాలనీ, అన్ని రంగాలలో వారికి సరిఅయిన ప్రాతినిధ్యం కల్పించాలని కాంగ్రెసు కేంద్ర ఎన్నికల సంఘం సభ్యుడు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి మొన్న ఇక్కడ చెప్పారు.

జిల్లా కాంగ్రెసు కార్యాలయంలో కృష్ణా జిల్లా యువజన కాంగ్రెసు సంఘం అధ్యక్షుడు జరిగిన సభలో శ్రీ రెడ్డి ప్రసంగిస్తూ, యువకులు కులభేదాలకు అతీతులుగా ఉండాలనీ సైద్ధాంతిక సూత్రాలకు విలువలు, కలిగి ఉండాలనీ, ఎన్నికలు, అధికారం, కోసం ప్రాణాలను పోగొట్టుకోరాదనీ హితవు చెప్పారు.

యువకులు పెరిగే చెట్టులాంటి వారని, ఆ చెట్టుకు చీడ తగలకుండా పెద్దలు కాపాడుతూ ఉన్నారని ఆయన అన్నారు. ఎన్నికలలో సీట్ల పంపిణీ విషయంలో సరిఅయిన ప్రాధాన్యం తీసుకోవాలని ఉన్నదని చెప్పారు.

యువజన కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సుంకర మురళీధరరావు సభకు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు గోవాడ వెంకటేశ్వరరావు, వి. కార్యాండేయులు, ఎడమా, జగన్మోహనరావు, ఎమ్మెల్యే గడ్డ జవార్జ్‌నరావు, పి. ఎల్. నారాయణలు ప్రసంగించారు.

తర్వాత శ్రీ బ్రహ్మానందరెడ్డి గాంధి విద్యాలయం ఆవరణలో భారతి ఆడిటోరియంకు శంకుస్థాపన చేశారు.

శ్రీ వాణీ విద్యా పరిషత్ కార్యదర్శి శ్రీ జి. వి. సుబ్బయ్య చెట్టి స్వాగతం పలికారు.

ఆయన్ స్టడీ సమావేశంలో శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రసంగించారు. శ్రీ కోనా నారాయణస్వామి అధ్యక్షత వహించారు.

పౌరసన్మానం

బందరు పురపాలక సంఘం ఏర్పాటు చేసిన పౌరసన్మాన సభలో శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రసంగిస్తూ, పౌరులకు ప్రాథమిక సౌకర్యాలు సమకూర్చడంలో తాలా మునిసిపాలిటీలు సరిగ్గా పని చేయడం లేదనీ, విధులు తగినంతగా లేక పోవడం ఇందుకు కారణం కావచ్చునని అన్నారు. రాష్ట్ర పరిస్థితుల దృష్ట్యా, స్థానిక సంస్థలు, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల మధ్య ఆర్థిక సంబంధమయిన చర్చలు జరిపి తగిన అవసరమని ఆయన చెప్పారు.

ఆంధ్ర సైంటిఫిక్ కంపెనీ వ్యవహారం విషయంలో కేంద్ర మంత్రులు శ్రీయుతులు వై. బి. చవాన్, జగజీవన్‌రాం, వి. పి. తుక్లా తమకు హామీనిచ్చారనీ, దీన్ల ఉత్పత్తి కాకినాడలో తీసుకోవాలని నిర్ణయించుకున్నారనీ, ఈ వారంలోగా ఖచ్చితంగా నిర్ణయం జరగగలదని ఆయన తెలిపారు. ఆర్థిక మరియు వ్యవసాయం పట్టాలే బందరు రేవు అభివృద్ధిలో అవసరం జరిగిందన్నారు. పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ ఎన్. వి. గోపాలరావు శ్రీ బ్రహ్మానందరెడ్డికి పౌర సన్మాన పత్రాన్ని సమర్పించారు.

అంతకు ముందు శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వ వార్డులో ప్రసూతి వార్డులో మాజీ మున్సిపల్ చైర్మన్ స్వర్గీయ తటవర్తి నాగ సోమరావు చిత్రపటాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంలో జరిగిన సభకు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ టి. సూర్యప్రకాశ రావు అధ్యక్షత వహించారు. తటవర్తి రాజారావు వందన సమర్పణ చేశారు.

ఆంధ్ర బ్యాంకు సిబ్బంది సంఘం

విజయవాడ, జనవరి 11: ఆంధ్ర బ్యాంకు ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యాన సర్వసభ్య సమావేశం ఇక్కడ ఇటీవల జరిగింది. ఉపాధ్యక్షుడు శ్రీ డి.సి. రంగారావు అధ్యక్షత వహించారు. ఎంప్లాయీస్ యూనియన్ నిర్వహణ కావాలా అన్న సమస్యను చర్చించారు. మెజారిటీ సభ్యులు దానిని త్రోసిపుచ్చారు సంస్థ నిధికి అక్కడి కక్కడ సభ్యులు వాలుగ వేల రూపాయలు విరాళం ఇచ్చారు

హిందూ విద్యా సంస్థలపట్ల ప్రభుత్వం వ్యతిరేక వైఖరి

ఆందోళనకు హిందూమహాసభ విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 11: హిందువులు నిర్వహిస్తున్న విద్యాసంస్థలకు వ్యతిరేకంగా ప్రభుత్వము అనుసరిస్తున్న పక్షపాత వైఖరికి నిరసనగా హిందువులు ఆందోళన జరపాలని అఖిలభారత హిందుమహాసభ నేడు విజ్ఞప్తి చేసింది, ఆస్తిపై ప్రాథమిక హక్కు విషయములో ప్రభుత్వం ఇలా పక్షపాత వైఖరి అవలంబిస్తున్నదనీ, దానిని తొలగింపజేయడానికి ఆందోళన జరపాలనీ కూడా ఆ ప్రకటనలో హిందూ మహాసభ విజ్ఞప్తి చేసింది.

మహాసభ ఇచ్చట జరిపిన 3 తీర్మానాలు సమావేశం అనంతరము విన్న అమోదించిన ఒక తీర్మానంలో మతపరంగా అల్పసంఖ్యాకవర్గాలు నడుపు తమ విద్యాసంస్థలకు ఇటీవలఆమోదింపబడిన రాజ్యాంగ సవరణ ద్వారా కొన్ని రక్షణలు కల్పించబడినవనీ, ఈ రక్షణలు హిందు సంస్థలకు కలుగజేయనవనీ అన్నారు.

బంగ్లా తరదార్లు, గల హిందువులకు వారి ప్రాంతాలలో గౌరవప్రదమైన పునరావాసం కల్పించాలనీ లేకపోతే వారికి సరిఅయిన ఇన్సూరెన్సుకూడా ఈ మహాసభ కోరింది. పాకిస్థాన్ ఏర్పడినప్పటినుండీ జరుగుతూనే ఉన్నదనీ ప్రకటించాలని కూడా ఈ సభ కోరింది.

—— o: o ——

పశ్చిమగోదావరి జనసంఘ్ కార్యవర్గం

ఏలూరు, జనవరి 2: పశ్చిమ గోదావరి జిల్లా జనసంఘ సర్వసభ్య సమావేశం ఇటీవల ఏలూరులో ప్రాంత జనసంఘ సహ కార్యదర్శి శ్రీ కొండగిరి కృష్ణమోహన్ రావు అధ్యక్షతన జరిగింది.

ఈ సమావేశంలో విశాఖ, తూర్పు పశ్చిమ గోదావరిజిల్లాలలోని మెట్ట ప్రాంతాలను పస్య శ్యామలం చేసే పోలవరం బరాజ్ నిర్మాణాన్ని ప్రభుత్వం సత్వరం చేపట్టాలని తీర్మానించారు.

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీకి గోదావరి జలాలను పైపుల ద్వారా కాక కాలువల ద్వారా మళ్లించటం ద్వారా పై మెట్ట తాలూకాలలోని వరి చేళ్లకు నీటి సౌకర్యం కల్గించాలని కూడా కోరారు.

1971–72 సంవత్సరానికి ఎన్నికైన నూతన జిల్లా కార్యవర్గంలో (శ్రీ వి. ఎ.ఎన్. శ్రీ మూర్తిను (అధ్యక్షులు) (శ్రీ కె. ఎల్. నరసింహారావు (కార్యదర్శి), శ్రీ కె. జోగి జగన్నాథరావు, శ్రీ వి. శేషాచలం (ఉపాధ్యక్షులు), శ్రీ వేదుల చంద్రశేఖరరావు (సహ కార్యదర్శి) శ్రీ నాళ్ల సుబ్బారావు (కోశాధికారి)లు ఉన్నారు.

పదాలతో హరిజన కాలనీ: మంత్రి మూర్తి రాజావే ప్రారంభం

నిడుమవరం, జనవరి 11: పశ్చిమ గోదావరి జిల్లా నిడుమవరం పంచాయతీ పరిధిలోని ఎడ్లలో రాష్ట్ర మార్కెటింగ్ శాఖామంత్రి శ్రీ మూర్తిరాజా ఈ మధ్య హరిజన కాలనీ ప్రారంభోత్సవం జరిపారు. 34 హరిజనకుటుంబాల కోసం రు 51 వేలతో ఇళ్లను ఈ కాలనీ నిర్మించారు. దీనిలో కలెక్టరు తుంపాను బాధితుల నిధి నుంచి రు 17 వేలు గ్రాంటు ఇచ్చారు. జిల్లా పరిషత్‌లో రు. 10,200 నిడుమవరం సమితి రు 8500 ఇవ్వగా, మిగిలిన సొమ్మును విరాళాల ద్వారా వసూలు చేశారు. రు 10 వేల ఖర్చుతో నిర్మించ తలపెట్టిన కమ్యూనిటీ కేంద్రానికి కలెక్టరు శ్రీ గోవింద రాజన్ శంకుస్థాపన చేశారు.

శ్రీ మూర్తి సుబ్బారావు బహూకరించిన గాంధీజీ విగ్రహాన్ని పరిషత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ ఆర్. కొండలరావు హరిజన వాడలో ఆవిష్కరించారు. తాడేపల్లిగూడెం లోని విద్యుత్‌శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీ ఎన్. సుబ్బారావు కాలనీ విద్యుద్దీపాలకు (ప్రారంభోత్సవం చేశారు.

హరిజనవాడలో బావవాడి పాఠశాలను సమితి అధ్యక్షులు శ్రీ జె. వెంకట రామయ్య ప్రారంభించారు.

ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభకు కలెక్టరు అధ్యక్షత వహించారు. మంత్రిమాట్లాడుతూ కాలనీని పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. పల్లజర్ల సమితి అధ్యక్షుడు శ్రీ కె. శ్రీనివాసరావు, తాడేపల్లిగూడెం పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ ఈలి ఆంజనేయులు కూడా మాట్లాడారు.

అంతకు ముందు సర్పంచ్ శ్రీ పి. వెంకటేశ్వరరావు స్వాగతం చెప్పారు.

కడపజిల్లా రైల్వే డోరు సమీపంలోని మంగంపేట్ గనులలో మంత్రి శ్రీమతి పద్మా భాస్కరరెడ్డి యంత్రాలను పరిశీలించారు.

పరమ విశిష్ట సేనావతకం విజేతలు (మొదటి వరుస ఎడమ నుంచి కుడికి) మేజర్‌జనరల్ హెచ్. స్థిరాయ్, మేజర్ జనరల్ జె.ఎఫ్. ఆర్ జాకబ్; మేజర్—జనరల్ బి. ఎస్. సర్కార్, మేజర్—జనరల్ గుర్‌బక్ష్‌సింగ్, మేజర్—జనరల్ దల్బీర్‌సింగ్. (రెండవ వరుసః ఎడమనుంచి కుడికి) మేజర్—జనరల్ ఎల్. ఎస్. లెహెల్. రియల్ అడ్మిరల్ ఇ. సి. కురువిల్లా, రియర్ అడ్మిరల్ ఎస్.హెచ్. శర్మ, ఏర్ కమొడోర్ రణజీర్‌సింగ్. గ్రూప్ కెప్టెన్ ఎం. ఎస్. డి. వాలెచ్.

కృష్ణా జిల్లాలో 7 స్థానాలకు పోటీ: జనసంఘ్ సిఫార్సు

విజయవాడ, జనవరి 11: భారతీయజనసంఘ కృష్ణాజిల్లా కార్యవర్గ సమావేశము శ్రీ కొమరగిరి కృష్ణమోహనరావు అధ్యక్షతన జరిగింది.

ఎన్నికే అసెంబ్లీ ఎన్నికలలో బందరు, కంకిపాడు, విజయవాడ తూర్పు, విజయవాడ పడమర, మైలవరం నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గములలో పోటీ చేయుటకు (ప్రదేశ్ కార్యవర్గమునకు సిఫార్సుచేయబడినవి.

జిల్లా లో తదితర నియోజక వర్గముల విషయము తరువాత తెలియపరచబడును.

అరవింద విశ్వవిద్యాలయమును స్థాపించుటకు విజయవాడ మాత్రమే అనువైనదని భావిస్తూ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఈ విషయంలో శ్రద్ధ వహించి సత్వర చర్యలు తీసుకొనవలసినదిగా కోరారు.

కృష్ణాజిల్లా మెట్ట తాలూకాలలో శాశ్వతముగా కరువు నివారించుటకు సాగర్ నీటిని వెంటనే సరఫరా చేయవలసినదిగాను, కంకిపాడు నియోజక వర్గములో ప్రతి సంవత్సరము, వేలాది ఎకరములు ముంపులో నష్టపరచుచున్న ఏనుగుకోడు వాగును వెంటనే బొడ్డంకి వైర్సును కలుపుటకు తగు చర్యలు తీసుకొనవలసినది అని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

రాయలసీమలో పరిశ్రమ స్థాపనకు సహాయం

మంత్రి శ్రీమతి పద్మాభాస్కరరెడ్డి హామీ

(స్వకీయ విలేఖరి)

కడప, జనవరి 8: కడప జిల్లాలో లభ్యమయ్యే ఖనిజ సంపద దృష్ట్యా, రాయలసీమ ప్రాంతంలో, ఖనిజసంపద ప్రాతిపదిక పరిశ్రమ స్థాపనకు మంచి అవకాశముందని రాష్ట్ర గనులు, శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి పద్మాభాస్కరరెడ్డి చెప్పారు.

ఈనెల 3, 5 తేదీలలో రాజంపేట, పులివెందుల తాలూకాలోని గనుల ప్రాంతాలను సందర్శించిన తరువాత మాట్లాడుతూ, రాయలసీమ ప్రాంతంలో అలాంటి పరిశ్రమ స్థాపనకు తోడ్పడేందుకు, సాధ్యమైన సహాయమంతా చేసేందుకు రాష్ట్రప్రభుత్వం సిద్ధంగా వుందని మంత్రి శ్రీమతి పద్మా భాస్కరరెడ్డి చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ మైనింగ్ కార్పొరేషన్ క్రింద పని చేసే కార్మికుల విజ్ఞప్తులను సహానుభూతితో కార్మికుల పరిస్థితులను మెరుగుపరచేందుకు తాము శక్తివంచన లేకుండా కృషి చేయుటకు తాము శక్తివంచన లేకుండా కృషి చేస్తామని, కార్మికుల వేతనాలను పెంచేందుకు గాను తోడ్పడుటానికి ప్రయత్నిస్తామని ఆమె చెప్పారు.

గనుల ప్రాంతంలో పాఠశాలను తెరవాలన్న కోర్కెను ప్రస్తావించి, పాఠశాలను ప్రారంభించడంలో సహాయపడవలసిందిగా ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తానని మంత్రి చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ మైనింగ్ కార్పొరేషన్ గనుల మేనేజరు శ్రీ భాస్కర్ మంత్రికి క్రింది విషయాలు తెలియజేశారుః 1969లో భారత దేశంలో ఉత్పత్తి చేయబడిన రాతినార 304 టన్నులు. ఇదంతా ఆంధ్రప్రదేశ్‌లోనే ఉత్పత్తి చేయబడింది. ఇందులో ఎక్కువగా కడప జిల్లా పులివెందుల తాలూకాలో ఉత్పత్తి చేయబడినది. దేశంలో సాలీనా రాతినార అవసరము సుమారు 40 వేల టన్నులు. అమెరికా, కెనడా, రష్యాల నుండి రాతినారను దిగుమతి చేసుకోవడం ద్వారా మన అవసరము తీర్చుకోవడము జరుగుతున్నది.

రాతినార గుడ్డలు, నూలు, రాతినార సీమెంటు తయారీకి, బ్రేక్ లైనింగ్‌కు మొదలైన వాటికి ఈ రాతినార ఉపయోగింపబడుతున్నది.

ఆంధ్రప్రదేశ్‌లో కడప, అనంతపురం కర్నూలు, హైదరాబాద్‌నగర్ జిల్లాలలో ఈ రాతినార గనులు వున్నాయి. కడప జిల్లాలో ఆగ్నేయ దిశన పాపాఘ్ని నదికి, వాయవ్య దిశన చిత్రావతి నదికి మధ్యన ఈ రాతినార గనులు వున్నాయి. పులివెందుల తాలూకాలో భాస్కరాణపల్లి దగ్గర నుండి వెలిదండ్ల వరకు రాతినార గనులు వున్నాయి.

భారత భూగర్భ సర్వేశాఖవారు ఈ ప్రాంతాన్ని పరిశీలించి 2.5 లక్షల టన్నులమేరకు రాతినార లభ్యమవుతుందని సూచించి వున్నారు. ఇటీవల కూడా బ్రాహ్మణపల్లి, అప్పిరెడ్డిపల్లి, చిన్నకుడుమల, రామసుంకలపల్లి, గివకాపల్లి, వెలిదండ్ల గ్రామాల దగ్గర రాతినార గనులు గురించి వివరమైన దర్యాప్తు జరుగవలసి వుంది. ఫలితంగా తాలాలోతున కూడా రాతినార లభ్యమవుతుందని, రాతినార కేంద్రీకృత మైన కొన్ని అచ్చతమైన మండలాలు వున్నాయని తేలింది.

1969 లో భారత్‌లో ఉత్పత్తి అయిన 304 టన్నుల రాతినారలో ఆంధ్రప్రదేశ్ మైనింగ్ కార్పొరేషన్ 150 టన్నులు ఉత్పత్తి చేసింది. 1971–72 లో 71 డిశంబరు ఆఖరు వరకు యీ కార్పొరేషన్ 182 టన్నులు ఉత్పత్తి చేసింది. సంవత్సరానికి చేసిన ఉత్పత్తి 247 టన్నులుగా అంచనా వేయబడినది. దీని ఖరీదు సుమారు 8.75 లక్షలు.

ఆంధ్రప్రదేశ్ మైనింగ్ కార్పొరేషన్ ప్రస్తుతము రాతినారను గనుల నుండి తీస్తున్నందున సంవత్సరానికి రు. 8.75 లక్షలు విదేశీ ద్రవ్యాన్ని మిగల్చ గలుగుతున్నది. ఇప్పుడు యిది సాలీనా చేస్తున్న ఉత్పత్తి ఎదేండ్లలో సంవత్సరానికి రు 45 లక్షల విలువమేరకు పెరగవచ్చు.

ప్రస్తుతము రోజూ యీ కార్పొరేషన్ క్రింద 500 మంది కార్మికులు పనిచేస్తున్నారు. ఆదనపు యూనిట్‌ను రంగంలో దింపినప్పుడు 1500 మంది కార్మికులకు పనులు కల్పించవచ్చు.

సిబ్బంది, కార్మికుల ఒకరోజు వేతనం మొత్తం రు. 711 అని ద్రావ్యజాతీయ రక్షణ నిధికి గాను మంత్రి శ్రీమతి పద్మా భాస్కరరెడ్డికి అందజేశారు.

ఒంగోలు డి. ఆర్. ఒ. శ్రీ ఎం. శివాజీరావు మృతి

ఒంగోలు, జనవరి 11: జిల్లా రెవిన్యూ అధికారి శ్రీ ఎం. శివాజీరావు హృద్రోగంతో మరణించారు. ఆయనకు భార్య, నల్గురు కుమారులు, ముగ్గురు కుమార్తెలున్నారు

ఐచ్ఛికవనే సాకుతో ఆంధ్ర ఉద్యోగుల ఒదిలీ యత్నాలు

వెంటనే విరమించాలని ప్రభుత్వానికి ఆంధ్ర ప్రాంత ప్రభుత్వోద్యోగుల సంఘం విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 11: తెలంగాణాలోని కొన్ని తరహాల ఆంధ్ర ఉద్యోగులను బలవంతము లేదా పీడిట ఆంధ్రప్రాంతానికి తరలించాలని చేసే యత్నాన్ని ప్రభుత్వం వెంటనే విరమించాలని ఆంధ్రప్రాంత ప్రభుత్వోద్యోగుల సంఘం వారు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. కె. రావుకు ఇవ్వాళ ఒక విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించారు.

ఆంధ్రప్రాంతంలోని తెలంగాణా సిబ్బంది మీద తమకనాలదివ్వకుండా జనవరి మూడవ తేదీన తెలంగాణాలోని ఆంధ్ర ఉద్యోగులకి కొన్ని తరహాల వారికి ఒక ఒదిలీ ఉత్తర్వును జారీ చేయడం ప్రభుత్వ పాక్షిక దృష్టికి నిదర్శనమని ఇది తగని పని అని ఉద్యోగుల సంఘ నాయకులు ఒకరు తెలియ జేశారు.

సిబ్బంది ప్రాంతీయీకరణ చేసే తాము సిద్ధంగానే వున్నామని కూడా వారు అన్నారు.

గత నవంబరు ఒకటవ తేదీ నాటికి ఇలాంటి ఉత్తర్వులు ఒక దానిని తేవాలని తెలంగాణా మంత్రులు కొందరు ముఖ్యమంత్రిపై ఒత్తిడి తెచ్చినట్లు ఆంధ్రమంత్రులు ఒత్తిడి పలన అప్పటి ఆ యత్నం నిలిచినట్లు ఉద్యోగ వర్గాల వారు చెబుతున్నారు. ఇప్పుడు పూర్వ ప్రాంతీయ సంఘాధ్యక్షులు అరవద ఒక మంత్రి ముఖ్యమంత్రిపై ఒత్తిడి తెచ్చి వచ్చే ఎన్నికల దృష్ట్యా ఈ ఉత్తర్వును జారీ చేయనివ్వరని కూడా ఉద్యోగులు ఆశిస్తున్నారు.

1969 జనవరి 19వ తేదీన పూర్వ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలంగాణా ప్రాంతంనుంచి ఆంధ్ర ఉపాధ్యాయులు, కొందరు ఇతర సిబ్బంది వెళ్ళిపోవాలనిఇచ్చిన ఉత్తర్వే ఇప్పుడు మళ్ళీ అమలు జరుగుతున్నదని తెలంగాణా మంత్రి ఒకరు అన్నారు. ఇదే ప్రాంతీయీకరణ అనుకోవాలని అన్నారు.

3వ తేదీన ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వుకు ఆంధ్ర మంత్రులు కొందరు విస్మయం ప్రకటించారు. ఉద్యోగుల విషయంలో ప్రభుత్వం ఏదో చేయకపోతే లాభం లేదని ప్రదేశ్‌కాంగ్రెసు కార్యవర్గ తెలంగాణా సభ్యుల సమావేశంలో ముఖ్యమంత్రిపై కొందరు ఒత్తిడిలేనా తాము చేస్తున్న పనికి విరుద్ధంగా జనవరి 3వ తేదీ ఉత్తర్వును ముఖ్యమంత్రి ఉపసంహరించుకున్నారని తెలుస్తున్నది.

ముల్కీ నిబంధనల విషయంలో తేలు స్టాకోర్టు తీర్పు ఏవిధంగా వచ్చిన ప్రభుత్వ విధానానికి అనుగుణ పరిస్థితిని ఎదుర్కొనడానికి ప్రభుత్వం సన్నద్ధమవుతున్నదని కూడా ప్రభుత్వ పక్షాన చెప్పినట్లు తెలుస్తున్నది.

ఏది రోజులలో ఈ ఉద్యోగుల సమస్య ఏదో తేల్చడానికి ఒక ఉన్నతస్థాయి కూడా నేమకున్నారు. ఆంధ్రమంత్రుల వైఖరివల్ల నిస్తేజతవల్ల ఆంధ్ర ఉద్యోగులు బాధపడుతున్నారు.

ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వు తమ కోర్కె అంతాతీర్చేట్లుగా లేదని తెలంగాణా ఉద్యోగులు అసంతృప్తిని వ్యక్తపరుస్తున్నట్లు కూడా వినవస్తున్నది.

ఈ ఉత్తర్వులు గురించి ఉత్తర్వు పాటత్వంగా జారీ అయిన పరిస్థితులను గురించి వివరించవలసిందిగా ఒక తెలంగాణా మంత్రిని అడుగగా, ఈ విషయమై వివాదం కూడదని, సమైక్యతను పాటించేవారెవరూ ఈ ఉత్తర్వును విమర్శించరాదని, ముఖ్యమంత్రి రెడ్డిగారు మొదలు పెట్టిన పనినే తాము పూర్తి చేస్తున్నామని సమాధానం చెప్పారు.

—— o: ——

రేపల్లెలో ట్రాక్టర్ ప్రమాదం: ఒకస్త్రీ మృతి

రేపల్లె, జనవరి 11: ఈ నెల 4వ తేదీ రాత్రి రేపల్లె బస్సు డిపో దగ్గర ఒక ట్రాక్టర్ రెండవ ఆట సినిమా చూసివస్తున్న జనం మీదుగా పోగా శ్రీ. నుబులు అనే 25 సంవత్సరాల స్త్రీ అక్కడికక్కడే మరణించింది. మరి కొంత మందికి గాయాలు తగిలాయి. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. (స్వ. వి)

అండర్‌గేజ్ స్టీల్ ట్యూబులు గలవు. జాగ్రత్త!

అండర్‌గేజ్ గాల్వనైజ్డ్ మరియు బ్లాక్ ట్యూబులు ఇటీవల విరివిగా మార్కెట్టులో నింపబడి, అసలు (జెన్యైన్) ట్యూబులుగా అమ్మబడుతున్నవి.

ఈ ట్యూబులన్నీకూడా సబ్-స్టాండర్డు వి కు. ఇండియన్ స్టాండర్డు స్పెసిఫికేషన్ ఐ ఎస్. 1239 కి వ్యతిరిక్తమైనవి.

ఈ ట్యూబుల వాల్ మందము, నిర్ణయించబడిన స్పెసిఫికేషన్‌కన్నా చాలా తక్కువ గనుక, ఈ ట్యూబుల మన్నిక అతి స్వల్పకాలం మాత్రమే. అంతేకాదు, తెలియక ప్రాసెసుకు ఈ ట్యూబులు తట్టుకోలేవు కనుక ఈ అండర్‌గేజ్ ట్యూబులు కొనడం గిట్టుబాటుకాదు సరిగదా జాతీయ ఆర్థిక దృష్ట్యా దండుగకూడా.

ఇండియన్ ట్యూబ్ కంపెనీ లిమిటెడ్‌వారు తయారుచేసే 'బిఎటి' బ్రాండ్ స్టీల్ ట్యూబులు ఐ.యస్. 1239 లో చెప్పబడిన వాల్ మందము గ్యారంటీ గలవి. ఈ కంపెనీవారు అండర్‌గేజ్ ట్యూబులు తయారు చేయనే చేయరు.

తయారు చేయువారు:

ట్యూబ్స్ అండ్ మాలియబుల్స్ లిమిటెడ్

మద్రాసు మరియు వారి బ్రాంచీలు

(ఇండియన్ ట్యూబ్ కంపెనీకి వంటిపిదాల్లు)

మా వాడుకదారులందరి లాభముకొరకై

శిఖరమైన ధరలకు నిర్దుష్టమైన బిటిసి ఉక్కు ట్యూబులే కొనండి

మృదంగ విద్వాంసునికి భీమవరంలో సన్మానం

భీమవరం, జనవరి 11: సుప్రసిద్ధ మృదంగ విద్వాంసులు, విజయవాడ ఆకాశవాణీలయ విద్వాంసులు శ్రీ పండమూడి రామమోహన రావును భీమవరం సాంస్కృతికులు శ్రీ గన్నాబత్తుల రంగారావు సోదరులు ఘనరాజభవనములో సన్మానం చేశారు. సభకు రాష్ట్ర సంగీత నాటక అకాడెమీ అధ్యక్షులు శ్రీ పిలు సూర్యనారాయణరావు అధ్యక్షత వహించారు.

శ్రీ గన్నాబత్తుల నారాయణమూర్తి స్వాగత వచనాలు పలికారు.

శ్రీ బోల్యాల అప్పయ్యరావు, శ్రీ రామమోహనరావుకి సన్మానపత్రం చదివారు.

మృదంగ చక్రవర్తి శ్రీ కోలంక వెంకట్రావుచే శ్రీ గన్నాబత్తుల సోదరుల తరపున రు. 1116 లు శ్రీ రామమోహనరావుకి బహూకరించబడినది.

కళ్యాణి కళాసమితి తరపున డాక్టరు బుద్ధవరపు కృష్ణారావు త్యాగరాజ భక్తసభ తరపున శ్రీ కార్యమ్మారి వెంకటేశ్వరరావు సన్మాన పత్రాలు సమర్పించారు.

శ్రీ బుగ్గా పాపయ్యశాస్త్రి, శ్రీ వి. వి. శ్రీనివాసాచార్యులు ప్రసంగించారు. శ్రీ సి. వి. సూర్యనారాయణరాజు వందన సమర్పణచేశారు.

తంతి & తపాలా శాఖ

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, సివిల్ డివిజన్ పిఠాపురం) హెచ్. నెం: 3—4—[illegible], బర్కట్‌పుర, హైదరాబాద్—27 (కోట్) వారిచే (1) రు. 1,22,761 ఎస్టిమేటు ఖరీదుతో ధోన్ (పోతారులు) వంద IV వి స్పెషల్ ఎస్‌పిఎం వారి నివాస గృహం మరియు పి. ఓ. భవనము నిర్మించుటకు (2) రు. 49,635 ఎస్టిమేటు ఖరీదుతో ప్రొద్దుటూరునందు (11వ పేజీ) టి. వి. భవనమునకు పహరీలు చేయు ఒప్పందపత్రములు తెరువు టెండర్ల తేది 17—1—72 సా॥ 3 గంటలవరకు తాత్కాలు చేయగోరబడుచున్నది.

టెండర్ల ఆదేనము సా॥ 3—30 గంటలకు తెరువబడును. టెండరు ఫారములు యూ ఆఫీసునుండి పని దినము అక్షరాలలో తేది 15—1—1972 వరకు (1) వ అయిటమునకు రు. 10/— పంతునన్నము (2) వ అయిటమునకు రు 5/— పంతునన్నూ ప్రతిదినము సా॥ 3 గంటల వరకు చెల్లించి పొందవచ్చును. ఇతర వివరములకు తేది 5—1—72 మరియు 12—1—72 గల ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడవలెను.

dpvp 710[illegible]

INVITATION CUP YEAR 1971–72

MADRAS RACE CLUB

మద్రాసు రేసులు 1971–72

శుక్రవారం ... 14 జనవరి 1972

దిసౌత్ ఇండియా డెర్బీ స్టేక్స్

ఆదివారం ... 16 జనవరి 1972

ది తమిళనాడు కమెమొరేషన్

గోల్డ్ కప్.





గంటల పంచాంగం

శ్రీ విరోధికృత్ నం. పుష్యమాస బ. ఏకాదశి

1972వ సం. జనవరి 12 బుధవారం జాజిరి బ. ఏకాదశి ప. 2.51, అమావాస్య: తె.4.12, శేషవర్జ్యం: ఉ. 8.12 వరకు.

1972వ సం. జనవరి 13 గురువారం సూర్యు బ. ద్వాదశి: సా. 4.08, శ్రవణ: తె. 5.40, వర్జ్యం: ఉ. 10.09 మొదలు 11.51 వరకు.

ఆంధ్రపత్రిక

అనులేయిని యె జనరించిన
నవుర యుష్పియము తన మనంబునకు దా
నొలుకు వని సేయకునికి
వశాయము పరమ ధర్మపథముల కెల్లన్
(మహాభారతము)

శ్రీ విరోధికృత్ నం. పుష్యమాస బ. ఏకాదశి
బుధ వారం

నాగులు : మిజోలు

ఆజ్ఞాత నాగసైన్య అధినేత, ఆ సైన్యానికి చెందిన ఇంకా కొందరు భారత సైన్యానికి డాకాలో క్రిందటి నెలలో లొంగిపోవడము, వారిని ఢిల్లీ చేర్చడము జరిగి పోయింది. అదే విధంగా విద్రోహ మిజో నాయకుడైన లాల్‌దెంగా. ఆయన అనుచరులు కొందరుగూడా లొంగి పోయారనివార్తలు వచ్చాయి విచిత్రం ఏమంటే, వీరంతా గూడా బంగ్లాదేశ్—పాకిస్తాన్ ఆక్రమణలో ఉన్న కాలంలో అచ్చట ఉనికిగొని ఉండడం; బంగ్లాదేశ్‌కు విముక్తి లభించి, అచ్చటి పాకిస్తాన్ సైన్యం లొంగిపోయిన కొద్ది కాలంలో వారు గూడా లొంగిపోవడం. దీనినిబట్టి ఈ నాగ విద్రోహులు, విద్రోహ మిజోలు ఏ విధంగా పని చేస్తూ వచ్చింది కొంతకు కొంత అవగతం అవుతువున్నది. ఇప్పుడు ఆ విద్రోహ లక్ష పూర్వపు నాటకం ఆడే వీలు సమసిపోయింది గనుక, వారు లొంగి పోక తప్పలేదు.

అంతేగాక అటు నాగాలాండ్‌లోను, ఇటు మిజో ప్రాంతంలోను గూడా ప్రజలు ఈ విద్రోహుల పాదాలను చెవిని పట్టించుకొనడం లేదు అభివృద్ధిని, శాంతిని కోరుతున్నారు. లోక్‌సభకు జరిగిన మధ్యంతర ఎన్నిక సందర్భంగా గూడా ఈ విషయం మరింత స్పష్టంగా వ్యక్తమైంది. మిజోల విషయంలో గూడా ఈ నడిమి కాలంలో ఎంతో అభివృద్ధి సాధించబడింది. ఇది అంతా కాదని విద్రోహానికి దిగి, దేశంమీద చెదురు పోరాటాలు సాగిస్తూ, దేశానికి ద్రోహం చేస్తూ ఉండే వారి స్థితి ఎప్పటికైనా ఎట్లా పరిణమిస్తుందో ఈ ఉదంతం విశదం చేస్తున్నది.

అసలు ఈ విద్రోహ నాగాలు ఇంతకాలం ఎవరి ప్రోత్సాహంతో ఆటలాడుతూ వచ్చింది ప్రపంచం అంతకూ తెలుసు. మరి అటువంటి ఆటల వలన ప్రయోజనం లేదని, అవి ఎప్పుడైనా విఫలం అయ్యేవేనని ఇప్పటికైనా ఆ నాగ విద్రోహ నాయకులు గ్రహించి, భారత సైన్యానికి లొంగిపోవడం అభినందింపవలసిన విషయమే. అయితే ఇటీవల కొందరు కొందరు నాగ రాష్ట్రీయ నాయకులు కొన్ని కొన్ని చిల్లర తెగలపై తిరుగుబాటువార్త ప్రాచుర్యం ఏమో చెల్లుతోందని భ్రమపడుతూ, ఆ విధంగా మాట్లాడటంగూడా జరుగుతున్నది. అంతేగాక తిరుగుబాటు నాయకుడు కేంద్ర నాయకులతో మంతనాలు జరుపుతారని, స్వతంత్ర నాగభూమి ప్రతిపదికగా ఒప్పందం కుదుర్చుకొంటారని—అన్న విధంగాకొందరు నాగ నాయకులు భ్రమలు పెట్టుకున్నట్లు గూడా చెప్పబడుతున్నది.

ఇటువంటి ఆశలన్నీ అడియాశలని, అవి కుదిరేవి కావని, నాగలాండ్ భారతదేశంలో అంతర్లీన భూభాగమై క్రిందటిసారి ఢిల్లీలో మంతనాలు జరిగినప్పుడే వారికి స్పష్టం చేసి చెప్పబడి ఉంది. అంతేగాక ఇప్పటి పరిస్థితికి, పూర్వం ఢిల్లీ మంతనాలుజరిగిన పరిస్థితికి ఏమాత్రము సంబంధంలేదు. ఇప్పుడు బంగ్లాదేశ్ అవతరణతో పాకిస్తాన్‌తో కలిసి విద్రోహ నాగులు ఆటలు ఆడే పరిస్థితి గాడాతప్పిపోయింది. పెకింగ్‌శిక్షణ, ఆ పెకింగ్ సైన్యం కూడా పూర్వం అందినంత తేలికగా ఇప్పుడు ఈ విద్రోహులకు అందవు. ఇటువంటి పరిస్థితి అక్కడ కళ్లకు కట్టినట్లు కన్పిస్తూ ఉన్నది గనుక. అజ్ఞాత నాగ సైన్యం అధినేత లొంగిపోయినాడు. ఇప్పుడు అటువంటి విద్రోహులమీద ఆశలు పెట్టుకున్న విభక్త బుద్ధులు ఎవరైనా ఇంకా నాగాలాండ్‌లో ఉంటే, వారుగూడా తమ మనస్సులనుండి అటువంటి ఆలోచనలను కడిగివేసుకొని, నాగాలాండ్ రాష్ట్రంలో ప్రజలలో ఒకరై, అరమరికలు లేకుండా దేశంయొక్క అభివృద్ధికి, అభ్యుదయానికిశాంతికి కృషిచేయడంపరిణామైన పద్ధతి అని చెప్పవలసిన పని లేదు.

ఇప్పుడు భారతదేశపు ఈశాన్య ప్రాంతాన్నంతా బ్రహ్మాండంగా అభివృద్ధి పరచడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. ప్రజాస్వామ్య పద్ధతిలో అభివృద్ధి సాధనకు పూనిక వహించి కార్యక్రమాలు రూపొందించ బడుతాయి. ఇటువంటి పరిస్థితిలో పితూరీ ఆలోచనలుగల వాళ్లు ఎవరైనా ఉంటే, వాళ్లు ప్రజాస్వామ్యానికి, అభివృద్ధికి ద్రోహం చేసినవారు, నాగ జాతి ప్రజల అభ్యున్నతికి విద్రోహం తలపెట్టినవారు కాగలరు. ఇప్పటికీ ఈ విద్రోహుల చర్యలవల్ల ఆ ప్రాంతంలో అభివృద్ధి కార్యాలు జరగవలసినంతగా జరగడం సాధ్యం కాలేదు. శాంతి, భద్రత ఉన్నప్పుడు గాని అభివృద్ధి సాధ్యం కాదు. ఇప్పటికైనా పేద ఆలోచనలకు పోయిన కొంతమంది నాగజాతి జనులు, మిజో విద్రోహ తమ పూర్వపు ఆలోచనలను పూర్తిగా వదిలి, తమ తమ జాతుల అభ్యున్నతికి తమవారా దేశ అభ్యున్నతికి పాటుపడి చేయగల ఉత్తమ ప్రజాస్వామ్య ధర్మంలో భాగస్వాములు కాగలరని భావించవచ్చు. ఎందుచేత నగనా వారి వారి తాపులలోనే ఈ పితూరీ దారులు అల్ప సంఖ్యాకులు వారి ఆట పూర్వం ఎట్లా సాగలేదో, ముందుగూడా అట్లాగే సాగదు.

బంగ్లాదేశ్ గుర్తింపునకు సముచిత సమయం

బ్రిటిష్‌ప్రభుత్వానికి "గార్డియన్" పత్రిక సలహా

లండన్, జనవరి 11 : బ్రిటన్ బంగ్లాదేశ్‌ను గుర్తించడానికి ఇది ఎంతైనా సముచితమైన సమయమని లిబరల్ దిన పత్రిక "ది గార్డియన్" నిన్న తన సంపాదకీయంలో మాచించింది.

బంగ్లాదేశ్ నాయకుడు షేక్ ముజిబుర్ రహ్మాన్ లండన్ రావడం గూర్చి వ్యాఖ్యానిస్తూ ఆ పత్రిక ఇంకా ఇలా వ్రాసింది : షేక్ ముజిబుర్ రహ్మాన్ డాకా విమానాశ్రయంలో అడుగుపెట్టగానే నూతన బంగ్లాదేశ్ రిపబ్లిక్ యదార్థమవుతుంది. ఆయనకు అక్కడ ఘనస్వాగతం లభించడం చారిత్రకంగా ముందే నిర్ణయమైన నిశ్చయం.

విజయ సాధనకు అవశాలం పొందదగు అర్హత షేక్‌కు ఎంతైనా ఉన్నది. ఆయనను ప్రత్యక్షంగా కలుసుకున్న నాయకుడు శ్రీ హీత్ ఈ విషయం ఇప్పుడు బాగా అవగాహన చేసుకున్నారు.

బంగ్లాదేశ్‌ను త్వరలో చెక్కు దేశాలు గుర్తించడం తప్పనిసరి కన్పర్వేటివ్ దినపత్రిక "డైలీ మెయిల్" జోస్యం చెప్పింది. మనం శీఘ్రంగా గుర్తింపు అందజేసి అక్కడకు వెళ్లకపోతే, ఆ ప్రాంతంలో తన వలుకుబడిని విస్తరింపజేసుకోవడానికి సర్వదా ఆదుర్దా పడుతున్న క్రెమ్లిన్ మనమీద పైచేయి సంపాదించుకుంటుంది అనికూడా ఆ వార్తాపత్రిక ప్రకటించింది.

ఆస్ట్రేలియా ప్రధాని [illegible]

కాన్‌బెర్రా, జనవరి 11 : షేక్ ముజిబుర్ రహ్మాన్ డాకా తిరిగివెళ్లడం ఆ ప్రాంతంలో రాజకీయ సుస్థిరత వెలకొనడానికి దోహదకరం కాగలదన్న ఆశాభావాన్ని ఆస్ట్రేలియా ప్రధానమంత్రి శ్రీ విలియం మెక్ మాహాన్ నిన్న వ్యక్తం నిశారు.

షేక్ ముజిబుర్ రిహ్మాన్‌ను విడుదల చేయవలసిందని, భారతదేశంలో బంగ్లాదేశ్ కాందిశీకులున్నన్నలాలకుతిరిగివెళ్లడానికి ఆ ప్రాంతములో మామూలు పరిస్థితుల పునరుద్ధరణకు తోడ్పడవలసిందో కోరుతూ ఆస్ట్రేలియా ప్రభుత్వం పాకిస్తాన్ ప్రభుత్వానికి చెక్కు సందేశాలు పంపిందనికూడా ఆయన అన్నారు.

ఆచార్య లక్ష్మీకాంతం మృతికి ముఖ్యమంత్రి దిగ్భ్రాంతి

న్యూఢిల్లీ, జనవరి 11 : సుప్రసిద్ధ కవి, పండితుడు ఆచార్య పింగళి లక్ష్మీకాంతం మరణం పట్ల ప్రస్తుతం ఇక్కడ ఉన్న ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు తన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

శ్రీ నరసింహారావు తమ సంతాప సందేశంలో ఇలా పేర్కొన్నారు : తెలుగు భాష, సాహిత్యాభివృద్ధికి ఆచార్య లక్ష్మీకాంతం చేసిన అనమాన కృషి సువిదితం. ఆయన చివరి ఘడియలలో కూడా తెలుగు సాహిత్య చరిత్రను వ్రాయుటలో నిమగ్నులై ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వము బోధనా స్థాయిలోను, పరిపాలనా స్థాయిలోను కూడా తెలుగును ప్రవేశపెట్టనున్న దశలో ఆచార్య లక్ష్మీకాంతం మృతి ఆంధ్రప్రదేశ్‌కు తీరని లోటు.

ఆయన రచనలు తెలుగువారిని ఉత్తేజితులను చేయగలవని ఆశిస్తూ, ఆయన కుటుంబానికి నా హృదయపూర్వకమైన సంతాపాన్ని తెలియజేస్తున్నాను"

రాష్ట్ర ఆడ్‌హాక్ కాంగ్రెసు సంహార్య కన్వీనర్ మహమ్మద్ ఇస్మాయిల్, శ్రీ కె. బి. నరసప్ప, ఇతర ఎన్నికల సంఘ సభ్యులు కూడా శ్రీ లక్ష్మీకాంతం మృతికి తమ సంతాపం వ్యక్తపరిచారు.

ఆస్తి మార్కెట్ విలువను బట్టి స్టాంప్ డ్యూటీ విధింపు చెల్లదు

మద్రాసు సవరణ చట్టం నిబంధనలు రాజ్యాంగ విరుద్ధమని హైకోర్టు తీర్పు

మద్రాసు, జనవరి 11 : స్టాంప్ డ్యూటీని నిర్ణయించే సందర్భాలలో ఆస్తి మార్కెట్ విలువను పరిగణనలోకి తీసుకోవాలని నిర్దేశిస్తూ 1967 భారత స్టాంప్ చట్టంలో (మద్రాసు సవరణ) గల నిబంధనలు రాజ్యాంగ విరుద్ధమని మద్రాసు హైకోర్టు తీర్పుచెప్పింది.

సవరణ చట్టంలోని నిబంధనలు అమలు చేయబడ్డని ప్రభుత్వాన్ని ఆదేశించవలసిందిగా కోరుతూ, దాఖలు అయిన మూడు రిట్ దరఖాస్తులను న్యాయమూర్తి శ్రీ కె. ఎస్. మలిస్వామి అనుమతిస్తూ, ఆస్తిమార్కెట్ విలువను ప్రాతిపదికగా తీసుకుని స్టాంప్ డ్యూటీ నిర్ణయించాలని చట్టంలో చెప్పిన నిబంధనల మూలంగా స్టాంప్ డ్యూటీని లెక్కించడంలో అసాధారణత ఏర్పడిందనీ, అలాంటి అసాధారణత ఆస్తి సంపాదన, విక్రయాలకు సంబంధించి ఉన్న స్వేచ్ఛపై అక్రమమైన ఆంక్షలను విధిస్తున్నదనీతెల్పారు. ఇలాంటి ఆంక్షలు విధిస్తున్న మేరకు సవరణ చట్టంలోని నిబంధనలు రాజ్యాంగ విరుద్ధమని కూడా న్యాయమూర్తి అభిప్రాయపడ్డారు.

వింగులపై ఆంక్షలు: పెట్రోలులో త్వరలో ఉత్తర్వుల జారీ

భువనేశ్వర్, జనవరి 11 : అన్ని రాష్ట్రాల లోనూ కూడా వాడకం మన్నువులపై ఒత్తిడి తగ్గించేటందుకు వింగులపై పరిమితి విధించాలని కేంద్రం రాష్ట్రాలకు సూచించింది. అని పెట్రోలు గవర్నర్ ధర్మవీర్ చెప్పారు. త్వరలోనే పెట్రోలులో పార్టీలలో ఆశించిన సంఖ్యపై ఆంక్షలు విధించే కంట్రోలు ఉత్తర్వులు జారీ చేస్తారు. అని కూడా ఆయన చెప్పారు.

గ్రామీణ విద్యుద్దీకరణ కార్యక్రమం

కార్పొరేషన్ అధ్యక్షుని నిమిత్త

విజయవాడ, జనవరి 11 : గ్రామీణ విద్యుద్దీకరణ కార్పొరేషన్ పుట్టి 2 సంవత్సరాలు మాత్రమే అయినా ఇంత త్వరలోనే దేశంలోని అన్ని రాష్ట్రాలకు వ్యాపించిన సహకార పథకాలతో సహా మొత్తము 167 ప్రాజెక్టులను మొత్తము 107 కోట్ల రూపాయలు అప్పు మంజూరు చేసిందని కేంద్ర విద్యుచ్ఛక్తి బోర్డు అధ్యక్షులు, గ్రామీణ విద్యుద్దీకరణ కార్పొరేషన్ అధ్యక్షులు శ్రీ బుర్రా వెంకటప్పయ్య నేడిక్కడ ప్రకటించారు.

ఆంధ్రప్రదేశ్‌లో కరీంనగర్ జిల్లాలోని శిరిల్లా సహకార పథకంతో సహా మొత్తము 14 ప్రాజెక్టులు అమోదింపబడ్డాయని, వాటికి మొత్తము 10.65 కోట్ల రూపాయలు మంజూరు చేయటం జరిగిందని శ్రీ వెంకటప్పయ్య పేర్కొన్నారు.

ఈ 14 ప్రాజెక్టులలో ఒకటి కృష్ణా జిల్లాకు చెందినదని అది నందిగామ, తిరువూరు, మాజేరు, మైలవరము, ప్రాంతాలలోని 90 గ్రామాలకు విస్తరిస్తుందని శ్రీ వెంకటప్పయ్య వెల్లడించారు.

శ్రీ వెంకటప్పయ్య రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు అధికారులతో కలసి గత రెండు రోజులుగా కృష్ణాజిల్లాలో కొన్ని గ్రామాలలో పర్యటించారు. ఈ సాయంత్రము విద్యుచ్ఛక్తి బోర్డు సూపరింటెండింగ్ ఇంజినీర్‌కార్యాలయంలో విద్యుచ్ఛక్తి బోర్డు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశానికి కేంద్ర మంత్రి డా. కె. ఎల్. రావు కూడా హాజరైనారు.

అంతకుముందు శ్రీ వెంకటప్పయ్య పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ వార్షిక పంచవర్ష ప్రణాళికలో గ్రామీణ విద్యుద్దీకరణ కార్యక్రమం రెండు, మూడు నిర్దిష్టమైన ఉద్దేశాలతో నిర్వహింపబడుతోందని స్పష్టం చేశారు. గడచిన మూడు పంచవర్ష ప్రణాళికలలో కన్నా వార్షిక ప్రణాళికలో వాచ్చు మొత్తము 500 కోట్ల రూపాయలు గ్రామీణ విద్యుద్దీకరణ కార్యక్రమాలకు కేటాయించబడిందని వెల్లడి చేశారు.

వార్షిక ప్రణాళికలో దేశంలో 170 గ్రామీణ విద్యుద్దీకరణ పథకాలు చేపట్టాయని అందులో 45 శాతం వెనుకబడ్డ ప్రాంతాలలోనే నిర్మాణించబడ్డాయని అందుకు 150 కోట్ల రూపాయలు కేటాయించబడిందని, శ్రీ వెంకటప్పయ్య విశదం చేశారు. వీటి ఉద్దేశం భూగర్భ జలాలను పైకి తోడే పంపు సెట్టులను విద్యుచ్ఛక్తి సరఫరా చేసి అధికోత్పత్తి సాధించటం అన్నారు.

గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేసేటప్పుడు, ఆ గ్రామాలకు చెందిన హరిజన వాడలకుకూడా విద్యుచ్ఛక్తి విస్తరింపజేయటం కేంద్రప్రభుత్వము విధానమని అందుకోసం వార్షిక ప్రణాళికా గ్రామీణ విద్యుద్దీకరణ పథకాలకు సహకారంగా కేంద్రప్రభుత్వము హరిజన వాడలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయటానికి ఒక ప్రత్యేక పథకం రూపొందించింది. అందుకు 50 లక్షల రూపాయలు మంజూరు చేసిందని శ్రీ వెంకటప్పయ్య వివరించారు. ఈ ప్రత్యేక పథకం క్రింద కృష్ణాజిల్లా జిల్లాలో 26 గ్రామీణ పథకాలు రూపొందింపబడ్డాయని అందుకు మూడున్నర లక్షల రూపాయలు ఖర్చు అంచనా వేయబడిందన్నారు.

నాలుగవ ప్రణాళికా పథకం క్రింద కృష్ణా జిల్లాలోని 900 గ్రామాలకుగాను 90 గ్రామాలకు, 2700 పంపు సెట్టులకు, 200 చిన్నపరిశ్రమలకు వినియోగపడే గ్రామీణ విద్యుద్దీకరణ పథకానికి 92 లక్షల రూపాయలు ఖర్చు మంజూరుచేయటం జరిగిందని శ్రీ వెంకటప్పయ్య వివరించారు.

గ్రామీణ విద్యుద్దీకరణ కార్యక్రమాలో వెనుకబడ్డ ప్రాంతాలలోని పథకాలకు ప్రత్యేక సౌకర్యం లభించగలదని, తక్కువ వడ్డీకి అప్పు, ఎక్కువ దీర్ఘకాలంలో అప్పు తీర్చే సౌకర్యం లభించగలదని ఆయన స్పష్టం చేశారు.

రక్షణ నిధికి విరాళాలు

వీరాల డ్రయింగేజి సర్కిల్ ఆఫీసు సిబ్బంది ఒక రోజు వేతనాన్ని, స్థానిక తాళపు మండలి సభ్యులు శ్రీ ఆక్కల కోటయ్య ఒక వెండిజాన్పు— అనగా రు. 350, శ్రీ పి. రాఘవరెడ్డి రు. 310 లు రక్షణ నిధికి సమర్పించారు.

కాల్పుల విరమణ: పాక్ ఉల్లంఘనలు

సమితికి భారత్ ఫిర్యాదు

ఐక్యరాజ్యసమితి, జనవరి 11 : కాల్పుల విరమణ ఒప్పందాన్ని పాకిస్తానీలు ఉల్లంఘించినట్లు గత పక్షంరోజులలో మూడవసారిగా భారతదేశం సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ కుర్ట్ వాల్డ్‌హెయ్‌కు ఫిర్యాదు చేసినట్లు నిన్న ఇక్కడ ప్రకటించారు.

డిసెంబర్ 30 వ తేదీనుంచి జనవరి 4వ తేదీవరకు పాకిస్తానీ సైనిక దళాలు ఎనిమిది సార్లు కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించినట్లు భారత రాయబారి శ్రీ సుబర్ సేన్ శుక్రవారంనాడు శ్రీ వాల్డ్‌హెయ్‌కు వ్రాసిన ఒక లేఖలో తెల్పారు.

కలకత్తా ప్రజలకు తీవ్ర ఆశాభంగం

షేక్ ముజిబ్ ఢిల్లీనుంచి నేరుగా డాకా వెళ్లనందుకు

కలకత్తా, జనవరి 11 : షేక్ ముజిబుర్ రహ్మాన్ ఆగమనం కోసం నిన్న ఇక్కడ దమ్‌దమ్ విమానాశ్రయం వద్ద గుమిగూడిన వేలాది జనసమూహం బంగ్లాదేశ్ అధ్యక్షుడు ఢిల్లీ నుంచి సరాసరి డాకా వెడుతున్నారని తెలుసుకుని తీవ్ర ఆశాభంగానికి లోనయ్యారు.

జనం విమానాశ్రయంలోని భవనాలకప్పులపైన ఎక్కారు. విమానాశ్రయంలో ఏ విమానం దిగుతున్నా "జై బంగ్లా" నినాదాలు చేస్తూ రన్‌వేమీదకు దాడి జరిపారు.

కలకత్తాలోని బంగ్లాదేశ్ దవుత్యా పంత్రి అధికారి శ్రీ హుస్సేన్ అలీ సహా పలువురు విదేశీ ప్రముఖులు, షేక్ ముజిబ్ సోదరుడు షేక్ అబుబకూడా విమానాశ్రయానికి వచ్చారు.

—:o:—

మహారాష్ట్ర కాంగ్రెసు వ్యవహారాలు : ప్రధానికి రాష్ట్ర నాయకుని వివరణ

న్యూఢిల్లీ, జనవరి 11 : మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ నాయకులు పంత దాదా పాటిల్ కేంద్ర ప్రణాళికా శాఖ సహాయ మంత్రి శ్రీ మోహన్‌ధారియాలు నిన్న ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధిని కలుసుకున్నారు.

రాష్ట్రంలోని కాంగ్రెసు వ్యవహారాలను ఆమెకు వివరించారు.

ఇటీవల రాష్ట్రంలో పార్లమెంటరీ బోర్డుకు వచ్చిన రెండు ఖాళీలను నింపే విషయంలో ఉత్పన్నమైన అభిప్రాయ భేదాలను గురించి వారు ఆమెకు వివరించారు.

మహారాష్ట్ర పార్టీలో శ్రీమతి ఇందిరా గాంధికి ఎవరూ అభ్యర్థులు ఎన్నిక విషయంలో ఎటువంటి ఎదురు చెప్పదలచటం లేదు అని వారు ఆమెకు వివరించారు.

రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ పోటీ

30 స్థానాలకు నిర్ణయం

విజయవాడ, జనవరి 11 : రాబోవు శాసన సభ ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్‌లో మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ తరపున 30 స్థానాలకు పోటీ చేయుటానికి నిర్ణయించబడిరది.

శ్రీ నండూరి ప్రసాదరావు అధ్యక్షతన ఇక్కడ రాష్ట్ర పార్టీ జనవరి 6 నుండి 10 వరకు సమావేశమై ఈ నిర్ణయం తీసుకుంది.

కాంగ్రెసును వోడించి, మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ, ఇతర అభివృద్ధికర పార్టీలు నిలబెట్టిన అభ్యర్థులను గెలిపించటానికి రాష్ట్రంలోని అభివృద్ధికర పార్టీలన్నీ ఏకంగా కృషి చేయాలని పార్టీ విజ్ఞప్తి చేశారు.

అభ్యర్థుల నిర్ణయానికి శ్రీయుతులు మోటూరి హనుమంతరావు, ఎన్. ప్రసాదరావు, ఎల్.బి. గంగాధరరావు, ఉద్దండరాజు రామం భీమిరెడ్డి నరసింహారెడ్డి, మానికొండ సుబ్బారావు వరస సభ్యనారాయణగార్లతో కూడిన ఎన్నికల సంఘాన్ని నెలకొల్పుతూ మరో తీర్మానం చేశారు.

ఈ దిగువ నియోజక వర్గాలలో పోటీ చేయటానికి పార్టీ నిర్ణయించింది. కొందరు అభ్యర్థుల పేర్లు కూడా నిశ్చయింపబడ్డాయి.

నరంగల్ జిల్లా

శ్రీ ఎం. వోంకార్ (నరసంపేట) ఆని రెడ్డి నరసింహారెడ్డి (జనగాం) బి. ఆర్. భగవాన్‌దాస్ (పెద్దాల్)

తూర్పుగోదావరి జిల్లా

జి. ఎస్. బాలాజీదాస్ (రాజమండ్రి), సారెళ్ల రామారావు (అల్లవరం), గంజి నాగేశ్వరరావు (కరం),

పశ్చిమగోదావరి జిల్లా

డి. సాలమన్‌రాజు (ఆచంట)

కృష్ణా జిల్లా

బతారాములు (విజయవాడ—I), అట్లూరి శ్రీమన్నారాయణ (గన్నవరం), పి. వి. సుబ్బారావు (గుడివాడ), జి.భావనయ్య (విడుమోలు)

గుంటూరు జిల్లా

ఎస్. శివారెడ్డి (మంగళగిరి), సత్యనారాయణ (వేమూరు),

నెల్లూరు జిల్లా

ఆర్లప్ప (నెల్లూరు, జక్కా వెంకయ్య (అల్లూరు),

కర్నూలు జిల్లా

కె. ఈశ్వరరెడ్డి (పత్తికొండ),

అభ్యర్థుల నిర్ణయంచేయగ 14 నియోజక వర్గాలు

నల్గొండ జిల్లాలో మార్యాపేట, తుంగతుర్తి, వెల్గకల్, వల్గండ, మిరియాలగూడ

ఖమ్మం జిల్లాలో ఖమ్మం, పాలేరు, మధిర, భద్రాచలం, ఎల్లందు.

హైదరాబాద్ జిల్లాలో ఇబ్రహీం పట్టణం

పశ్చిమ గోదావరి జిల్లాలో పాలకొల్లు, నరసాపురం. కృష్ణాజిల్లాలో తిరువూరు.

ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజి మార్పు

విజయవాడ, జనవరి 11 : విజయవాడలోని ఎంప్లాయ్‌మెంటు ఎక్స్ఛేంజి కార్యాలయం 10 వ తేదీనుండి 30—14—2—2 ఎ. కొత్తూరి శ్రీరామమూర్తి రోడ్డు, దుర్గా అగ్రహారం, విజయవాడ—2 ఎడ్రసుకు మార్పు చేయబడును.

పారిశ్రామిక రంగంలో ద్వైపాక్షిక సంఘం

ఏర్పాటు చేయాలని ప్రతిపాదన

న్యూఢిల్లీ, జనవరి 11 : ఇరుపక్షాలకు ప్రాతినిధ్యం గల ఒక సంయుక్త కమిటీని ఫ్యాక్టరీ స్థాయిలోను పరిశ్రమల రంగం స్థాయిలోనూ కూడా ఏర్పాటు చేయాలన్న సూచనకు నిన్న ఇక్కడ జరిగిన కార్మికులు యజమానుల సభ ఒకదానితో ఎక్కువ మందికి ఆమోదయోగ్యంగా కనపడ్డది.

యజమానుల ప్రతినిధులు కార్మిక ప్రతినిధులు కూడా పాల్గొన్న ఈ సమావేశాన్ని కార్మిక మంత్రి ఆర్. కె. ఖాదిల్కార్ ఏర్పాటు చేశారు. రాష్ట్రపతి, ప్రధాన మంత్రికూడా ఒక రెండు, మూడు సంవత్సరాల పాటు అన్ని రకాల సమ్మెలు లాకౌట్‌లు నాయిదా వేయమని దేశానికి చేసిన విజ్ఞప్తి దృష్ట్యా ఏర్పాటు చేయబడిన ఈ సభను ఉక్కు మంత్రి మోహనకుమారమంగళం మరి కార్మిక మంత్రి బాల్‌గోవిందవర్మలు సోజన్యైనారు.

ఈ ద్వైపాక్షిక సంఘాలు ఏ విధంగా ఏర్పాటు చేయాలి. వీటికి గల అధికారాలు వీటిపై కొన్ని అభిప్రాయభేదాలు వచ్చాయి. పారిశ్రామిక స్థాయి ద్వైపాక్షిక సంఘంలో అఖిలభారత స్థాయి కేంద్ర కార్మిక సంస్థలకు ప్రాతినిధ్యం ఉండాలన్న అంశం ఆమోదించబడింది.

శ్రీ మోహన కుమారమంగళం మాట్లాడుతూ మని నిలువుదల చేస్తే యంత్రాలు నిలిచిపోయి తిరిగి ప్రారంభించడానికి ఇబ్బంది జాప్యం జరిగే సంస్థలలోను కొన్ని ముఖ్య పైనడిత్తుల రంగంలోను సమ్మెలు బంద్‌లు నిరమించనని విజ్ఞప్తి చేశారు. తిరిగి ఈ సంయుక్త సమావేశం జనవరి 23, 24 తేదీలలో సమావేశమై తుది నిర్ణయాలు తీసుకుంటుంది.

భారత పాక్ యుద్ధ కైదీల మార్పిడి

సమితి ప్రధాన కార్యదర్శి దూత తోడ్పాటు

రావల్పిండి, జనవరి 11 : ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి కుర్ట్‌వాల్డ్‌హెం ప్రత్యేక దూత విన్‌స్పియరిగుసియార్డి పాకిస్తాన్ అధికార్లతో నిర్మాణాత్మకమైన చర్చలు జరిపి నిన్న న్యూఢిల్లీకి బయలుదేరివెళ్లారు.

భారత పాకిస్తాన్ యుద్ధ కైదీల మార్పిడి విషయంలో సహాయపడడానికి తన సంసిద్ధమని చెప్పినట్లు శ్రీ గుసియార్డి తెలియజేశారు. మరోమారు చర్చలకు ఆయన రావల్పిండి వస్తారు.

—:o:—

ఇండోనీసియా విమానం కూలి 21 మంది మృతి

జకర్తా, జనవరి 11 : ఇండోనీసియా విమానబలానికి చెందిన ఎ. సి. 47 డకోటా విమానం బాండుంగ్‌కు 8 మైళ్ల దూరంలో పర్వత సానువులో కూలిపోయినందున అందులోని 21 మంది మరణించారు. ఈ ప్రమాదం శ్రీతం శనివారం జరిగింది. విమాన శిధిలాలు పాలపారి పర్వతసానువు పై— 5000 అడుగుల ఎత్తునుపై ఉందగా కనుగొన్నారు.

బారత్-తూర్పు జర్మనీ సంబంధాల అభివృద్ధి

ఉభయ దేశాల విదేశాంగ మంత్రుల చర్చ

న్యూఢిల్లీ, జనవరి 11 : భారత్, తూర్పు జర్మనీల మధ్య సంబంధాల అభివృద్ధిని గురించి తూర్పు జర్మనీ విదేశాంగ మంత్రి డాక్టరు ఒట్టో వింజర్ నిన్న విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్‌తో చర్చలు జరిపారు.

ప్రస్తుతం భారత్—తూర్పు జర్మనీల మధ్య సంబంధాలు కాన్సులేట్ జనరల్ స్థాయిలో వున్నవి.

తూర్పు జర్మనీ దవుత్యాధికారి విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో ఈ చర్చల స్వరూపాన్ని గురించి వెల్లడించలేదుకాని, ఉభయ దేశాల విదేశాంగ మంత్రుల మధ్య చర్చలు కొనసాగగలవని చెప్పారు.

అంతర్జాతీయ పరిస్థితిని గురించిముఖ్యంగా భారత ఉపఖండంలో పరిస్థితిని గురించి యూరోపా భద్రత సమస్యలను గురించి ఇద్దరు మంత్రులు చర్చించారు. శాంతి, భద్రతలలో తమకు భారత్ విధానం, బంగ్లాదేశ్ ప్రజలు విమోచన పోరాటం విజయవంతమై షేక్ ముజిబుర్ రహ్మాన్ తిరిగి వచ్చిన చరిత్రాత్మకమైన రోజున ఉభయుల సమావేశానికి ప్రాధాన్యత కలదని ఈ పత్రికా ప్రకటన తెలిపింది.

బంగ్లాదేశ్ ప్రజల విజయంవల్ల భారత ఉపఖండంలో సుస్థిర శాంతికి హామీ లభించగలదని, గత 25 సంవత్సరాలుగా ఇక్కడ శాంతికి అవరోధం కలుగుతున్నదని డాక్టర్ వింజర్ అభిప్రాయ పడ్డారు.

శ్రీ స్వరణ్‌సింగ్ ఈ అభిప్రాయంతో పూర్తిగా ఏకీభవించారని, భారత ప్రభుత్వ విధానాన్ని బంగ్లాదేశ్ పోరాటాన్ని సమర్థించినందుకు తూర్పు జర్మనీకి కృతజ్ఞతలు తెలిపారని పత్రిక ప్రకటన తెలిపింది.

అధ్యక్షపదవికి నిక్సన్‌తో పోటీ : హంఫ్రీ ప్రకటన

న్యూయార్క్, జనవరి 11 : ఈ సంవత్సరం నవంబరు మాసంలో అమెరికా అధ్యక్ష పదవికి జరుగనున్న ఎన్నికలలో పోటీచేయడానికి డెమోక్రాటిక్ పార్టీ నామినేషన్ పొందడానికి తాము ప్రయత్నించగలమని సెనేటర్ శ్రీ హ్యూబర్ట్ హెచ్.హంఫ్రీ నిన్న ప్రకటించారు.

1968 ఎన్నికలలో శ్రీ హంఫ్రీ, శ్రీ రిచర్డ్ నిక్సన్‌తో అధ్యక్షపదవికి పోటీచేసి వోడిపోయారు.

నిక్సన్ ప్రభుత్వం పొందిన వైఫల్యాలను చరిత్ర గమనిస్తుంది అవే నా ప్రచారోద్యమానికి అంశాలు అవుతాయి. దురదృష్టవశాత్తు ఆ వైఫల్యాల ఫలితాలను మనం అనుభవించవలసివచ్చినా, వాటిని అధిగమించేందుకు ప్రయత్నించవచ్చు" అని కూడా శ్రీ హంఫ్రీ ఫిలడెల్ఫియాలో తమ అభ్యర్థిత్వాన్ని ప్రకటించుకుంటూ అన్నారు.

—:o:—

ఈసారి మహారాష్ట్ర ముఖ్యమంత్రి ప

బంగ్లాను ఫ్రాన్సు, పశ్చిమ జర్మనీలు గుర్తించే సూచన

కామన్వెల్త్‌లో సభ్యత్వాన్నిగురించి బ్రిటన్ ఆలోచన

పారిస్, జనవరి 11 : బంగ్లాదేశ్‌ను అధ్యక్షపూర్వతతో ఫ్రాన్సు గుర్తించగలదని విన్న ఇక్కడ అధికార వర్గాల వారు చెప్పారు.

నిన్న ఢిల్లీలో బంగ్లాబంధు ముజిబుర్ రహ్మాన్‌కు స్వాగతం యివ్వడానికి ఫ్రెంచి రాయబారి శ్రీ వియార్—డి—లా—గార్డే విమానాశ్రయానికి వెళ్ళడం యాదృచ్ఛికం కాదని యీ వర్గాల వారు పేర్కొన్నారు.

బంగ్లాదేశ్‌వాస్తవికమైనదిగా పరిగణించి అతి మహాను వారాలక్రితం ఫ్రెంచి జాతీయ శాసన సభలో విదేశాంగమంత్రి మారిస్‌షూమాన్ చేసిన ప్రకటనను యీ వర్గాల వారు యీ సందర్భంలో ఉదహరిస్తున్నారు.

ఇంతేగాక, ఢాకాలోని ఫ్రెంచి దౌత్య ప్రతినిధి పియార్‌బెథెలాట్ బంగ్లాదేశ్ అధికారులతో నిరంతరం సంప్రతింపులు జరుపుతున్నారు.

పశ్చిమజర్మనీ కూడా గుర్తించే సూచన

న్యూఢిల్లీ : షేక్‌ముజిబుర్‌రహ్మాన్ ఢాకా చేరగానే బంగ్లాదేశ్‌ను పశ్చిమజర్మనీగుర్తించగలదని వస్తుందని నిన్న ఇక్కడ సూచనగా వెల్లడయింది.

ఈ ప్రాంతంలోని అన్ని దేశాలతో సన్నిహిత రాజకీయ, ఆర్థిక సంబంధాలను కలిగి వుండడంవల్ల పశ్చిమ జర్మనీ విశేషమైన శ్రద్ధ చూపుతున్నదని, ఈ ప్రాంతంలో శాంతిసుస్థిరతకు భవిష్యత్తులో తన శక్తివంచన లేకుండా కృషి చేయగలదని పశ్చిమ జర్మనీ ప్రభుత్వం చేసిన ప్రకటనకు దౌత్య వర్గాల వారు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకునే ఢిల్లీలోని పశ్చిమజర్మనీ ప్రతినిధి పాలం విమానాశ్రయానికి ముజిబ్‌కు స్వాగతం యివ్వడానికి వెళ్ళారని పరిశీలకులు పేర్కొన్నారు.

ఢిల్లీలో పశ్చిమజర్మనీ రాయబార కార్యాలయం నేడిక్కడ విడుదల చేసిన ప్రకటనలో షేక్‌ముజిబుర్‌రహ్మాన్ విడుదల పట్ల తమ ప్రభుత్వం ఎంతో సంతృప్తిని చెందినదనీ, తమ దేశంలో ఉన్నత మైన క్లిష్ట సమస్యలను పరిష్కరించు కొనడంలో ఆయన కృతకృత్యులు కాగలరని తమ ప్రభుత్వం ఆశిస్తున్నదని పేర్కొనబడింది.

ఇది జరుపుండగా ఇటీవల తూర్పుజర్మనీ విదేశాంగమంత్రి ఢిల్లీలో బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి అబ్దుల్‌సమద్‌ను కలిసికొని వెళ్ళిపోయారు. తాము స్వదేశానికి తిరిగి వెళ్లేముందు ఢాకా వెళ్ళగలమని ఆయన సమద్‌తో చెప్పారు.

కామన్వెల్త్‌లో బంగ్లాకు సభ్యత్వంపై పరిశీలన

లండన్ : బంగ్లాదేశ్‌కు కామన్వెల్త్‌లో సభ్యత్వం ఇచ్చే విషయాన్ని గురించి ఇక్కడి కామన్వెల్త్ కార్యాలయం అధికారులు పరిశీలిస్తున్నట్లు తెలుస్తున్నది.

ఇటీవలముజిబుర్‌రెహ్మాన్ లండన్‌లోవుండగా ఆయనను కామన్వెల్త్ ప్రధాన కార్యదర్శి అర్నాల్డ్‌స్మిత్ కలిసికొన్నారు. కామన్వెల్త్ పరం నుంచి సహాయం అవకాశాలను గురించి కూడా వీరు చర్చించారు.

సింప్సన్ కార్మికుల సమ్మె విరమణ

మద్రాసు, జనవరి 11 : ఇక్కడసింప్సన్ గ్రూపుకంపెనీల కార్మికులు కొనసాగిస్తున్న సమ్మె ఈ నెల 12వ తేదీన విరమించబడుతుంది

ఎ. ఐ. టి. యు. సి., ఐ. ఎన్. టి.యు. సి, సి ఐ. టి. యు., హెచ్. ఎమ్. ఎస్. యూనియన్ల ప్రతినిధులు తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎమ్. కరుణానిధి, విద్యా మంత్రి శ్రీ వి. ఆర్. నెడుంజలియన్, న్యాయ శాఖామంత్రి శ్రీ మాధవన్, కార్మికమంత్రి శ్రీ ఎస్ వి. నటరాజన్‌లతో, వివాదం పరిష్కారాన్ని కనుగొనేందుకు జరిపిన చర్చల ఫలితంగా అంగీకారం కుదిరింది.

సింప్సన్‌గ్రూపుకంపెనీల కార్మికులు గత నవంబరు 22వ తేదీ నుంచి సమ్మె చేస్తున్నారు.

—:o:—

బంగ్లాదేశ్‌ను అమెరికా గుర్తించే యోచనలేదు

వైట్‌హౌస్ ప్రకటన

వాషింగ్టన్, జనవరి 11 : బంగ్లాదేశ్‌ను గుర్తించే ఉద్దేశ్యం ప్రస్తుతానికి లేదని వైట్ హౌస్ పత్రికా వ్యవహారాల ఉపకార్యదర్శి జిరాల్డ్‌వారెన్ నిన్న ఇక్కడ చెప్పారు.

ఈ విషయంలో అమెరికా ప్రభుత్వ వైఖరిలో మార్పులేదని కూడా ఆయన అన్నారు.

ఆ ప్రాంతంలో మానవతాదృష్టిలో అందజేయదగు సహాయం గురించి పరిశీలన జరుగుతున్నదని అయితే ఇంతవరకు ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేదని ఆయన తెలిపారు.

ముజిబ్‌కు అపూర్వ మర్యాద

న్యూఢిల్లీ, జనవరి 11: బంగ్లాదేశ్ రిపబ్లిక్‌అధ్యక్షుడు షేక్ ముజిబుర్‌రహ్మాన్‌ను పాలం విమానాశ్రయంనుంచి బహిరంగ సభకు, అక్కడనుంచి రాష్ట్రపతి భవన్‌కు నిన్న తీసుకు రావడానికి రాష్ట్రపతి భవన్ కోసం కొత్తగా కొన్న మెర్సిడిస్ ఆరు తలుపుల కారు ఉపయోగించబడింది.

విదేశీ ప్రముఖుని కోసం ఈ కారును ఉపయోగించడం యిదే ప్రథమం.

శ్రీమతి గాంధికి డాకా ప్రజనివాళి

ఢాకా, జనవరి 11 : రణగాలు విమానాశ్రయం నుంచి చారిత్రాత్మకమైన రేస్‌కోర్స్ మైదానానికి నిన్న బంగబంధు ముజిబుర్ రహమాన్‌ను పూరేగింపుగాతీసుకువెళ్ళినప్పుడు, పూరేగింపులో పాల్గొన్న మోటారు వాహనాలపై సోవియట్ రష్యా చిత్రాలు కూడా ప్రదర్శించబడ్డాయి.

విజయవాడలో పంచదార కార్డుల పంపిణీ

జిల్లా కలెక్టరు ప్రకటన

విజయవాడ, జనవరి 11 : విజయవాడ పట్టణంలోని 15 ప్రాంతాలలోని కుటుంబీకులకు నేడు ఉదయం నుండి తాలూకా ఆఫీసులో పంచదార కార్డుల పంపిణీ జరుగుతుందని, కుటుంబీకులు ఇంటి నెంబరుతో పాటైన కార్డులు తీసుకోవచ్చునని జిల్లా కలెక్టరు శ్రీ సి. ఎస్. శాస్త్రి నిన్న సాయంత్రం ప్రకటించారు.

కోఆపరేటివ్ బ్రాంచీలలో నేటి నుండే కిలో 2 రూపాయల చొప్పున యీ కార్డులపై పంచదార అమ్మబడుతుందని, ఈనెలకు మామూలుగా కార్డుకు 2 కిలోలు వందుగకు ప్రత్యేకంగా మరో కిలో లభించగలదనీ కూడా ఆ ప్రకటనలో పేర్కొన్నారు. కార్డు అచ్చు ఛార్జీల క్రింద కార్డుకు 10 పైసలు మామూలు చేయబడుతుందని కలెక్టరు శ్రీ శాస్త్రి పత్రికా ప్రతినిధులకు తెలియచేశారు.

నేటి ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు, మళ్ళీ మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకుతాలూకా ఆఫీసులో పంచదార కార్డులు లభించగలవు.

పట్టణంలోని యీ కింది ప్రాంతాలలో నివసించే కుటుంబీకులకు నేటి రోజు పంచదార కార్డులు సరఫరా అవుతాయి. ముత్యాలంపాడు, సత్యనారాయణపురం, గవర్నరుపేట, అరండలుపేట, దుర్గాపురం, దుర్గాగ్రోరం మాచవరం, లబ్బీపేట, కృష్ణలంక, సూర్యారావుపేట, సీతన్నపేట, చంద్రమవుళినగర్, బాడవ, గాంధినగరం.

బంగ్లా భవితవ్యాన్ని నిర్ణయించిన మార్చి నెల

ఢాకా, జనవరి 11 : బంగ్లాదేశ్‌కు మార్చినెల చాలా ముఖ్యమైనది. ఈనెలలోనే బంగ్లాకు సంబంధించిన అతి ముఖ్యమైన సంఘటనలు జరిగాయి.

1971 మార్చి 7 న జరిగిన బంగబంధు షేక్ ముజిబుర్ రహమాన్ పాకిస్తాన్ రాష్ట్రపతి సైనిక యంత్రాంగాన్ని తమ ప్రజల సవాలుతో సింహాసనం చేశారు. బంగాలు బంగ్లా విముక్తికోసం పోరాడవలసిందని ఏడున్నర కోట్ల బంగ్లాదేశ్ ప్రజలకు శంఖారావం చేశారు.

అదే అలో షేక్, ఆయన పార్టీ ప్రారంభించిన సహాయ నిరాకరణోద్యమం దేశంలో పాక్షిక పరిపాలనను స్తంభింపజేసింది.

మార్చి 21, 22, 23 తేదీల్లో అప్పటి పాక్ అధ్యక్షుడు యాహ్యాఖాన్, షేక్ ముజిబుర్ రహమాన్ మధ్య సంప్రతింపులు విచ్ఛిత్తికి, పరిష్కారానికి మధ్య వూగిసలాడాయి.

మార్చి 25 న పాక్ సైనిక ముఠా తన యావచ్ఛక్తితో, నిర్దాక్షిణ్యంగా బంగ్లాదేశమంతటా జాతి హత్యాకాండ ప్రారంభించింది.

బంగబంధును పాక్ సైనికాధికారులు అరెస్టుచేసి, పశ్చిమపాకిస్తాన్‌కు లాక్కుపోయి చట్ట విరుద్ధంగా తొమ్మిది నెలల 13 రోజులపాటు జైలులో వుంచారు.

బంగబంధు జన్మించింది కూడా మార్చినెలలోనే. 1920 మార్చి 17న ఆయన ఫరీద్‌పూర్‌జిల్లా గోపాల్‌గంజ్ సబ్ డివిజన్‌కు చెందిన తంగిబారి గ్రామంలో జన్మించారు.

వసంత మాసంగా, గ్రీష్మాంత రోన్మత్తమాసంగా పేరు పట్టి మార్చి నెల బంగ్లాదేశ్ భవితవ్యాన్ని నిర్ణయించే మాసంగా నిరూపితమైంది.

బంగ్లా ప్రజల ఊచకోతకు కారకులపై విచారణ

ఢాకా సభలో శ్రీ ముజిబుర్ ప్రకటన

ఢాకా, జనవరి 11: బంగ్లాదేశ్ అధ్యక్షుడు శ్రీ షేక్ ముజిబుర్ రహమాన్ నిన్న ఇక్కడ జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ బంగ్లా ప్రజల ఊచకోతకు కారకులపై విచారణ జరుగుతుందని ప్రకటించారు.

స్వాతంత్ర్య సాధన కోసం బంగ్లాదేశ్‌లో ఎలెక్షలాది ప్రజలు త్యాగం చేసిన సంఘటన చరిత్రలో ఎక్కడా కానరాదని ఆయన అన్నారు.

బంగ్లాదేశ్ స్వతంత్ర దేశమని, అది శాశ్వతంగా స్వతంత్రదేశంగానే వుంటుందని, ఆయన స్పష్టం చేశారు.

షేక్ ముజిబ్ 40 నిముషాలపాటు ప్రసంగించారు. ప్రసంగ కాలంలో ఆయన పలుమార్లు ఆవేశానికి లోనుకావడం, కన్నీరు పెట్టుకోవడం జరిగింది.

"జై బంగ్లాదేశ్, షేక్ ముజిబ్ జిందాబాద్" అని ప్రజలు దిక్కులు పిక్కటిల్లేట్లు హర్షధ్వానాలు చేస్తుండగా బంగ్లాదేశ్ జాతీయ పతాకం ఆవిష్కరణ జరిగినప్పుడు కన్నీరు ఆపుకోవడానికి ఆయన చేతిరుమాలును కల్తోత్తుకున్నారు.

బంగ్లాదేశ్‌ను పాకిస్తాన్ ఆక్రమించి వున్న కాలంలో మరణించిన వారి స్మృతికి షేక్ తమ ప్రసంగప్రారంభంలో జోహార్లర్పించారు.

ఆయన యిలా అన్నారు: "బంగ్లాదేశ్ తీవ్రమైన సంక్షోభంలో మునిగి వున్నప్పుడు భారత ప్రజలు, భారత ప్రభుత్వం, ప్రధాని నేనిన సహాయానికి నేనినాడు భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధికి కృతజ్ఞత తెలుపుకుంటున్నాను."

భారత సేనను విశేషంగా ప్రస్తుతిస్తూ, వారి సహాయమే లేకపోతే పాకిస్తానీ సేన దమనకాండ వల్ల కలిగిన బాధలనుంచి యింతత్వరగా బయటపడగలిగే వాళ్లం కాదని షేక్ అన్నారు.

బంగ్లాదేశ్‌లో జనహత్యకు కారకులైన వారిని ఒక అంతర్జాతీయ సంస్థ లేదా ఐక్య రాజ్యసమితి పర్యవేక్షణలో విచారించాలని తాము కోరగలమని షేక్ స్పష్టం చేశారు.

పాకిస్తానీ సైనికులు, అలాంటిదార్లుగా పని చేసినవారు శిక్ష తప్పించుకో జాలరని ఆయన చెప్పారు. భారీపిత్తున జరిగిన మారణ హోమానికి బాధ్యులైనవారిని న్యాయస్థానంలో విచారించడం జరుగుతుందని ఆయన అన్నారు.

అయితే కోపావేశాలకు లోనై, ప్రజలు తామన్యాయ వ్యవహర్తలుగా ప్రవర్తించరాదని ఆయన ప్రజలను హెచ్చరించారు.

పశ్చిమ పాకిస్తాన్‌లో తమపై జరిగిన కుహన విచారణలో కొందరు బెంగాలీలు తమకు వ్యతిరేకంగా సాక్ష్య మిచ్చారని, వారెవరో తమకు తెలుసునని, వారి పై కూడా విచారణ జరుగుతుందని షేక్ ముజిబ్ చెప్పారు.

పవిత్రమైన తమ మాతృభూమిపై పాదం మోపుతున్నప్పుడు తాము కన్నీరు ఆపుకోలేక పోయామని ఆయన అన్నారు. నా బంగారు బంగ్లాకు తిరిగి వెడతాను అన్న ఆలోచన నిరంతరం నాలో నుళ్ళు తిరుగుతూ వుండేది అని ఆయన పేర్కొన్నారు.

వారు నా కోసం గొప్ప త్యాగాలు చేశారు. ఈ నాడు నేనిక్కడ వుండడానికి భగవత్కృపే కారణం. అయితే మీ కష్టమా భిక్ష కోరబోనని నేను పాక్ పాలకులకు చెప్పాను. మరణించి వలసివస్తే చిరునవ్వుతో ప్రాణాలిస్తాను. కాని నా ప్రజలు స్వేచ్ఛ పొందుతారని నాకు గట్టిగా తెలుసు అని ఆవేశంతో పూడుకు పోయిన గొంతుతో షేక్ ముజిబ్ అన్నారు.

ప్రపంచంలోని అన్ని దేశాలు బంగ్లాదేశ్‌కు మానవీయమైన సహాయాన్ని అందజేయగలవని, బంగ్లాదేశ్‌ను గుర్తించి ఐక్యరాజ్య సమితిలో సభ్యత్వం ఇవ్వడానికి ఆయన పిలుపునిచ్చారు.

ఆఫ్రో-ఆసియన్ మహాసభ: పాక్ లిబియాలఒప్పిస్తుంది

బంగ్లాదేశ్ ప్రతినిధులు హాజరైనందుకు అక్కసు

కైరో, జనవరి 11: నేడుఇక్కడ ప్రారంభమైన ఆఫ్రో—ఆసియన్ దేశాల సంఘీభావ మహాసభకు బంగ్లాదేశ్ ప్రతినిధివర్గంహాజరైనందుకు నిరసనగా పాకిస్తాన్, లిబియా ప్రతినిధులు మహాసభకు బహిష్కరించారు.

పాక్ ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ మహమ్మదాలీ తాను బస చేసిన హోటల్‌లో పత్రికల వారితో మాట్లాడుతూ బంగ్లాదేశ్ ప్రతినిధివర్గం మహాసభకు హాజరైనందుకు నిరసనగా తమ ప్రతినిధివర్గం మహాసభకు హాజరు కాలేదని చెప్పారు.

నలుగురు సభ్యులు గల బంగ్లాదేశ్ ప్రతినిధివర్గానికి శ్రీ ముల్లా జలాలుద్దీన్‌అహ్మద్ నాయకత్వం వహించారు.

మహాసభ భవనం వెలుపల భారతప్రతినిధి వర్గంలో ముఖ్య సభ్యులైన శ్రీ వి. కె. కృష్ణమీనన్ రాయిటర్ విలేకరితో మాట్లాడుతూ బంగ్లాదేశ్ వాస్తవిక పైనదన్న విషయాన్ని పాకిస్తాన్ గుర్తించగలదని తాను ఆశిస్తున్నానన్నారు.

పది లక్షల మంది బంగ్లాదేశ్ ప్రజలు ప్రాణత్యాగం చేసిన మీదట బంగ్లాప్రజలు స్వాతంత్ర్యాన్ని సాధించారని ఆయన అన్నారు.

ఈ మహాసభకు మొత్తం 63 దేశాలు హాజరైనవి. మహాసభకు ఈజిప్టు ప్రధాని డాక్టర్ మహమ్మద్‌ఫాజి ప్రారంభోత్సవం జరిపారు.

అమెరికా సప్తమ నౌకాదళం

ఫిలిప్పీన్స్‌దిశగా పయనం

వాషింగ్టన్, జనవరి 11 : భారత్—పాక్ యుద్ధ సమయంలో బంగాళాఖాతానికి వచ్చిన అమెరికానౌకాదళం ఇప్పుడు దక్షిణ చైనా సముద్రానికి తిరిగి వెడుతున్నదని నిన్న ఇక్కడ మెరికా రక్షణ శాఖ ప్రతినిధి ఒకరు తెలియ జేశారు.

అమెరికా సప్తమ నౌకాదళం ఫిలిప్పీన్స్ వైపు పయనిస్తున్నదని ఈ ప్రతినిధి జెర్రీ ఫ్రెండ్‌సిప్ తెలిపారు.

హిందూ మహాసముద్రంలో ప్రస్తుతం 21 సోవియట్ యుద్ధ నౌకలు కలవని ఆయన అన్నారు.

—:o:—

కెయిరోలోని ఇద్దరు పాక్ అధికారులు బంగ్లాకు పయనం

కెయిరో, జనవరి 11 : ఇక్కడి పాకిస్తాన్ రాయబార కార్యాలయంలోని రెండవ,మూడవ కార్యదర్శులు తమ కుటుంబాలతో కెయిరో నుంచి లండన్ వెళ్ళారని, అక్కడ నుంచి వారు బంగ్లాదేశ్ వెడతారని, అల్‌అహ్రాం వార్తాపత్రిక నిన్న ప్రకటించింది.

పాకిస్తాన్ రాయబార కార్యాలయంరెండవ కార్యదర్శి శ్రీ అజెల్‌కర్యుమ్ మూడు మాసాల క్రిందట కైరో నుంచి వెళ్ళిపోయారని, ఆయన సహోద్యోగి మహమ్మద్ జమీర్ ఒక అజ్ఞాతగమ్యానికి బయలుదేరి పోయారని రాయబార కార్యాలయం ప్రతినిధి ఒకరు నేటి ఉదయం యిక్కడ ధృవీకరించారు.

ఈ ఇద్దరు అధికారులు బంగ్లాదేశ్‌కు వెడుతున్నారో లేదో తమకు తెలియదని ఆయన అన్నారు.

—:o:—

బెంగుళూరు, జనవరి 11 : మైసూరు ప్రభుత్వం అధ్యక్షాన ఏనీ చేస్తున్న భద్రావతి ఉక్కు కర్మాగారం వ్యవహారాలను సి. బి.ఐ. ద్వారా దర్యాప్తు చేయించడానికి మైసూరు ప్రభుత్వం నిర్ణయించింది.

కొండపల్లిపట్ల ధర్మల్ స్టేషన్ : కె. ఎల్. రావు వెల్లడి

విజయవాడ, జనవరి 11 : ఆంధ్రదేశం త్వరితగతిని విద్యుచ్ఛక్తిని సిద్ధించుకుంటే తప్ప అభివృద్ధి సాధించలేదని డాక్టర్ కె. ఎల్. రావు నిన్న ఇక్కడ హెచ్చరించారు.

ప్రక్కనున్న తమిళనాడు ఉత్పత్తిచేసే విద్యుచ్ఛక్తిలో మన మీనాడు మూడువంతు మాత్రమే ఉత్పత్తి చేస్తున్నామని, అందువల్ల మన విద్యుచ్ఛక్తి సరఫరా రేట్లు కూడా ఇతర రాష్ట్రాలకన్నా ఎక్కువ అని, అందువల్ల మన రాష్ట్రంలోని పరిశ్రమదారులు మన రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డునుండి విద్యుచ్ఛక్తి కొనుగోలు చేసుకోక ఇతర రాష్ట్రాల నుండి దిగుమతి చేసుకుంటున్నారని డాక్టరు రావు వివరించారు .

నిన్న పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో ప్రసంగిస్తూ రాబోయే 5 సంవత్సరాలలో 1000మెగావాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తిచేసేందుకు ఒక పథకం తయారు చేయబడిందని డాక్టరు రావు ప్రకటించారు.

అందులో భాగంగా కొండపల్లి వద్ద 400 మెగావాట్ల విద్యుచ్ఛక్తి యంత్ర పరికరాలు ధర్మల్ స్టేషన్ నెలకొల్పటానికి ఎన్డిపేట్లు తయారు చేసేందుకు మొన్న, నిన్న అధికారులు ఆ ప్రాంతాన్ని పరిశీలించారని ఆయన వెల్లడి చేశారు.

కొండపల్లిలో నీరు సమృద్ధిగా దొరుకుతుందని, కొత్తగూడెం నుండి విజయవాడ రాకుండానే బొగ్గు సరఫరా చేసుకోవచ్చునని ఆయన తెలియచేశారు. విద్యుచ్ఛక్తి ఉత్పత్తి ఒక రాత్రిలో జరిగేది కాదని యంత్రాలు నెలకొల్పిన తరువాత సంవత్సరాలు పడుతుందని డాక్టరు రావు వివరించారు.

ఈ 5 సంవత్సరాలలో ఈ పథకం పూర్తి చేసిన ఆంధ్రలో సగటు విద్యుచ్ఛక్తి ఉత్పత్తి 145 యూనిట్లుమాత్రమే. ఇప్పటికీ భారత దేశ సగటు ఉత్పత్తిరేటు 185 యూనిట్లు కాబట్టి అతి త్వరితగతిలో విద్యుచ్ఛక్తి రంగంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సాధించవలసివున్నదని డాక్టరు కె.ఎల్. రావు హెచ్చరించారు.

భారత్ నుంచి బంగ్లాకు లక్ష టన్నుల క్రూడ్ ఆయిల్ సరఫరా

న్యూఢిల్లీ, జనవరి 11: బంగ్లాదేశ్‌లోని నూనెశుద్ధి కర్మాగారాలు తిరిగి పని ప్రారంభించడానికి వీలుగా ఆ దేశానికి ఒక లక్ష టన్నుల క్రూడ్ ఆయిల్‌ను సరఫరా చేయడానికి భారత ప్రభుత్వం అంగీకరించింది.

కేంద్ర పెట్రోలియం, రసాయనాల శాఖ మంత్రి శ్రీ పి. సి. సేథి నేడీ విషయాని వెల్లడిస్తూ బంగ్లాదేశ్‌కు అదనంగా 30 వేల టన్నుల పెట్రోలియం ఉత్పత్తులను సరఫరా చేయడానికి కూడా ప్రభుత్వం అంగీకరించినట్లు చెప్పారు.

బంగ్లా ప్రభుత్వం అభ్యర్థన పై యీ సహాయం చేస్తున్నామనీ మనం ఇచ్చే క్రూడ్ ఆయిల్ బంగ్లాదేశ్ కర్మాగారాలకు ఒక నెల పాటు సరిపోగలదనీ ఆయన అన్నారు.

సమితిలో మా సౌహార్దం కోసం ప్రయత్నించగలమని ఆశిస్తున్నామని ఆయన చెప్పారు.

ఐక్యరాజ్య సమితిలో మాకు స్థానం వచ్చితీరాలి. అంతకు మించి మార్పాంతరం లేదు. బంగ్లాదేశ్ ఎన్నటికీ పరాజయాన్ని అంగీకరించదు అని ఆయన పేర్కొన్నారు.

నాయకుడుగా గాక, ఒక సోదరునిగా తాను ప్రసంగిస్తున్నానని ఆయన ప్రజలనుద్దేశించి అన్నారు.

నేను మీ సోదరుడ్ని. మీరు నాకు సోదరులు. లక్షలాది మన ప్రజలకు తిన తిండి, ధరించ వస్త్రం లభించక పోతే స్వారాజ్యం అన్నది అర్థరహితమైనదే పోతుంది.

బెంగాలీలమైన మనం తలెత్తుకు నిలబడడానికి, దేశ పునర్నిర్మాణం కోసం కష్టించి పని చేయండి అని షేక్ ముజిబ్ ఉద్బోధించారు.

దేశ పునర్నిర్మాణానికి తోడ్పడవలసిందని శ్రామికులు, రైతులు, ముక్తివాహిని సభ్యులు తూర్పు బెంగాల్ రైఫిల్స్ సభ్యులకు షేక్ విజ్ఞప్తి చేశారు. నా పేద ప్రజానీకం వస్త్రం, ఆహారం లుతర వస్తువులు కావాలి. ప్రజల క్షేమాన్ని తొలగించడానికి మీరు పునరంకితం కావాలని కోరుతున్నాను అని ఆయన అన్నారు.

ప్రభుత్వాధికారులను హెచ్చరిస్తూ, లంచాలు పుచ్చుకోవద్దు. అలాంటిది నేను ఎన్నడూ సహించను అని ఆయన స్పష్టం చేశారు.

ముక్తివాహిని త్యాగాలు, రక్త తర్పణం వృథా పోవని షేక్ అన్నారు. ప్రపంచస్వాతంత్ర్య పోరాటాల చరిత్రలో మీరు మీ కోసం ఒక నూతన ధ్యాయాన్ని సృష్టించుకున్నారు అని ఆయన పేర్కొన్నారు.

లక్షలాది మంది అమాయకులను బుద్ధిపూర్వకం దహన కాండకు గురి చేసిన పాకిస్తానీలు హీనమైన పిరికిపందలు అని ఆయన అన్నారు.

బంగ్లాదేశ్‌లోని భారతసేనలు బంగ్లా ప్రజలు కోరిన వెంటనే వెనక్కు పోగలవని షేక్ ముజిబ్ చెప్పారు. భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధితో నేను మాట్లాడాను. ఆమె మహనీయుడైన జవహర్‌లాల్ నెహ్రూ కుమార్తె. పండిట్ మోతీలాల్ నెహ్రూ మనుమరాలు.నాకుఆమెమీద ఎంతోగౌరవం.

పాకిస్తానీ నిర్బంధంనుంచి నన్ను విడిపించడానికి ఆమె విజ్ఞప్తి చేయని పెద్ద దేశమంటూ లేదు. వ్యక్తిగతంగా నేనామెకు కృతజ్ఞుడ్ని. ఆ విషయం నేను ఎన్నటికీ మర్చిపోను అని షేక్ అన్నారు.

సంక్రాంతి కానుక!

నెయ్యి వాడకించారకు శుభవార్త!

మిల్క్ ఫుడర్ ఫ్యాక్టరీ, విజయవాడవారు స్వచ్ఛమైన తాజా నెయ్యిని కి. 1కి రు. 10-35 వంతున సంక్రాంతి వారములో విక్రయించెదరు.

ఈ సదుపాయము 12-1-72 నుండి 18-1-72 వరకు మాత్రమే

ప్రజలు ఈ అవకాశమును సద్వినియోగము చేసుకొన ప్రార్థన.

కె. రామకృష్ణారావు,
ప్లాంట్ మేనేజర్.

మేదారము సమ్మక్క తీర్థం (జాతర)

(1 72 జనవరి 2 నుండి 29 వరకు)

యాత్రికుల సౌకర్యార్థం గిరిజన కో—ఆపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్, విశాఖపట్టణం, ఏటూరునగరం (ములుగులాలాకా, వరంగల్ జిల్లా) యందలి బసబంధ సంస్థ గిరిజన్ ప్రైమరీ సొసైటీ ద్వారా మేదారము జాతర ప్రదేశములో మాత్రము, మేలు రకపు కొబ్బరికాయలు, బెల్లము సరసమైన ధరలకు విక్రయించే ఏర్పాటు చేసినది. యాత్రికులు దూర ప్రాంతములనుండి ఈ వస్తువులను మోసుకుని వెళ్ల నవసరం ఉండదు. కొబ్బరికాయలు, బెల్లము యాత్రికులకు జాతర సమయమునకు చాలా ముందు నుంచి 22వ తేదీనుండే లభించగల ఏర్పాటు చేయడమయినది.

డివిజనల్ జనరల్ మేనేజర్.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ అగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ లి.,

10-2 3, ఏ. సి. గార్డ్స్, ఇంతకాబ్‌మంజిల్,
హైదరాబాద్-4.

నోటీసు

ఆంధ్రప్రదేశ్ స్టేట్ అగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ లిమిటెడ్, హైదరాబాద్ నందు ట్రాక్టర్ల కొరకు రిజిస్టరు చేసుకున్నవారందరికి తెలియచేయునది 1971 ట్రాక్టర్ (డిస్ట్రిబ్యూషన్ అండ్ సేల్) కంట్రోల్ ఆర్డరు యొక్క నిబంధనల మేరకు వారు ఒక తపాలాకార్యాలయములో లేదా 1000 లకు తక్కువ కలుగుచున్న పోస్టు ఆఫీసు సేవింగ్స్ ఖాతాను తమ పేరున ప్రారంభించి సదరు బ్యాంక్ పాస్‌బుక్‌ను సెక్యూరిటీ డిపాజిటు క్రింద ఈ కార్పొరేషనుకు తనఖా పెట్టవలెను. పాస్‌పుస్తకములు ప్రారంభించి, దాఖలు చేయుటకు 28—1—72తేది గడువు నిర్ణయించడమైనది. రిజిస్ట్రేషన్ చేసుకున్న వారందరూ ఈ నోటీసును గమనించి, పాస్ పుస్తకమును 29—1—72 తేదీలోగా ఈ కార్పొరేషన్‌కు దాఖలు చేయవలసినదిగా కోరడమైనది. పాస్ పుస్తకములు అందిన తరువాత వీరు ప్రారంభమున చేసిన డిపాజిట్టు మొత్తము లా. 1100 లకు వాపసు ఇవ్వబడును. ఆ విధంగా చేయని ఎడల వారి రిజిస్ట్రేషనులు రద్దు గావింపబడును.

చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్,
హైదరాబాద్, తేది 7—1—72.

'మోడరన్ రూఫ్' 'మోడరన్ రూఫ్'

నాణ్యమైన, మన్నికైన, అన్ని వాతావరణాలకు అనుకూలమైన

"మోడరన్ రూఫ్"
ఆస్ఫాల్టిక్ డోర్యా రేకు



అనువిరివిగా వాడి పొదువును,
సుఖమును పొందండి !
తయారుచేయువారు :

మోడరన్ రూఫింగ్స్ ప్రయివేట్ లిమిటెడ్
తాడిమళ్ళ వయా నిడదవోలు ఎ పి.)
ఇతర వివరములకు : "మోడరన్ రూఫింగ్ ఏజన్సీస్"
నిడదవోలు (A. P.)

ఆంధ్రహృదయం అశ్రునయనాలతో

కుటుంబ సభ్యుల మధ్య ముజిబుర్

ఢాకా, జనవరి 11: బంగబంధు షేక్ ముజిబుర్‌రహమాన్ నిన్న మధ్యాహ్నం ఇక్కడ తమ కుటుంబ సభ్యులను, బంధువులను కలుసుకున్నారు.

దాదాపు పది మాసాల ఎడబాటు అనంతరం ముజిబ్ నిన్న తన సతిమణిని ఇద్దరు కుమార్తెలను, ముగ్గురుకుమారులను, బంధుమిత్రులను ఆప్యాయంతో కలుసుకున్నారు.

శ్రీ ముజిబుర్ రెహమాన్ ధన్‌మండీలోని తమ గృహానికి వెళ్లారు. ఢాకా విముక్తమయ్యేవరకు ముజిబ్ కుటుంబ సభ్యులు గృహ నిర్బంధంలో వుంచబడినారు.

నిన్న తమ తండ్రి ఇంటికి రానైనే పెద్దకుమార్తె హసీనా ఎదురేగి స్వాగతం చెప్పింది. ఉద్వేగంతో గొంతులో నుంచి మాట పెగలక హసీనా తండ్రి చేతులపై వాలిపోయింది..

ముజిబుర్ కూడా కంట తడి పెట్టుకున్నారు. షేక్ ముందువున్న హాలులోకి వస్తుండగా స్త్రీలు, బాలికలు ఆయన పై పుష్ప వృష్టి కురిపించారు. హాలులో తండ్రి రాకకై ఎదురు చూస్తున్న చిన్న కూతురు రెహానా షేక్ ఎత్తుకున్నారు. హాలులో వున్న బంధుమిత్రులు షేక్‌ను ఆలింగనం చేసుకున్నారు. మరొక గదిలోకి వెళ్లి వృద్ధురాలైన తండ్రిగారిని షేక్ పలుకరించారు. షేక్ తండ్రి పాదాలతాకి ప్రణామం చేశారు. చెమ్మగిలిన కళ్లతో షేక్ తలయెత్తి చూడగా అశ్రు పూరితులైన తండ్రిగారి నయనాలు కనిపించాయి. కాని ఇంతలోనే హృదయం ద్రవీభూతమైన మంగళ సంఘటన జరిగింది. వృద్ధురాలైన తల్లిని చూచి ఆలింగనం చేసుకున్న తరుణంలో రాలి గుండె కలవాడనోపరు గాంధిగ ముజిబుర్ పసిబాలివలే రోదించారు. ఈ దృశ్యాన్ని చూచిన బంధుమిత్రులు కూడా కంట తడి పెట్టారు.

ముజిబ్ గృహ సింహద్వారం వద్ద ప్రజలు కిటకిటలాడుతున్నందున ప్రధాని శ్రీ తాజుద్దీన్‌అహ్మద్ మరొక ద్వారం నుంచి ఇంటిలోకి వెళ్ళవలసి వచ్చింది.

ఆ తర్వాత ముజిబుర్ తన గదిలోకి వెళ్లి అక్కడ వేచివున్న పత్రికా విలేకరులను కలుసుకున్నారు.

ప్రత్తి పండించే వ్యవసాయదారులక

"తొమ్మిదిలారుగారి అమ్మాయి" లో ప్రేమ పరీక్షలో నెగ్గాలనుకుని ఎంగిలిపాలు బావకిచ్చా. అంతే... గుటుక్కున తాగేశాడు! నెగ్గానా? లేదా?

సంపూర్ణ ఆరోగ్యం పొందండి

శాస్త్రీయ పద్ధతిలో శస్త్రచికిత్స లేకుండా పూర్తి ఆరోగ్యాన్ని పొందుటకు పెక్కు స్పెషలిస్టు (గుప్త రోగ నిపుణులు) ఎం ప్రదించండి. (20 సంవత్సరాల అనుభవం.) డా॥ రాయ్ (గవర్నమెంటు రిజిస్టర్డు) పేగులు, నరముల బలహీనత చికిత్స ద్వారా నయంచేసుకొని సుఖ శైవాహిక జీవితాన్ని అనుభవించండి. నరముల బలహీనత నుండి ఉపశమనం కలిగించి, ఎలక్ట్రిక్ చికిత్స వల్ల కూడా నయం చేయబడును. సంప్రదించు వేళలు: ఉ 8.00 నుండి 1.00 వరకు. సా. 4.00 నుండి రా. 9.30 వరకు.

రాయ్ మెడికల్ హాల్

బ్రాంచి ఆఫీసు : మొదటి అంతస్తు, గాంధీనగరం, అలంకార్ థియేటర్ ఎదుట విజయవాడ-3.

హెడ్ ఆఫీసు : మొదటి అంతస్తు, పెయింట్ మార్కెట్ రోడ్, మనోహరాటాకీసు వద్ద సికింద్రాబాద్ (ఫోను : 72184)

తెలుగు సందేశాలతో సంక్రాంతి గ్రీటింగ్ కార్డులు

వ్యవహరి తక్కువగా వున్నందున మేము సరాసరి మద్రాసునుంచి రిటైలు డీలర్లకు కార్డులను పంపడం కష్టం కావచ్చు. కనుక విజయవాడలో మా కార్డు అమ్మకానికై డీలర్లకు అమ్మే ఏర్పాటులు చేశాము. మేము ఇచ్చినట్టే వీరు కమీషన్ పద్ధతిపై డీలర్లకు అమ్మగలరు. విజయవాడ పరిసర ప్రాంతాల లోనివారు వెంటనే కార్డులు కావాలంటే స్వయంగానైనా, లేదా మనిషిని పంపిగాని ఈ కింది వారిని కలుసుకోవాలని మనవి.

THE MODERN NEWS AGENCY (మోడరన్ కేర్ వసతిలో) Buckinghampet, Vijayawada-2

నేరుగా విజయవాడ వెళ్లలేని వారు, పోస్టులోనే కార్డులు తెప్పించుకోదలచినవారు మాత్రం తప్పక మాకే వ్రాయాలి.

Script Arts
8 State Bank St. P.B. No. 2248
Mount Road, MADRAS-2.



సచివాలయ సిబ్బంది సాంస్కృతిక సంఘ రజతోత్సవాలకు ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు 7 వ తేదీన ప్రారంభోత్సవం చేశారు. ఈచిత్రంలో ఎడమనుంచి కుడికి శ్రీ పి. వెంకటేశ్వరరావు (ఉపాధ్యక్షులు) నారాయణరావు డిప్యూటీ కార్యదర్శి, ముఖ్యమంత్రి పి. వి. నరసింహారావు, కృష్ణస్వామి అయ్యంగార్ ఆరోగ్యశాఖ కార్యదర్శి, కృపానంద సంస్కృత సంఘ కార్యదర్శి

అన్ని రంగాలలో స్వయం సమృద్ధి సాధనకు కృషి

ప్రధానిఇందిరాగాంధి ప్రకటన : ఎట్టి సవాళ్లనైనా ఎదుర్కొనేందుకు ప్రజలు సిద్ధంకావాలని విజ్ఞప్తి

ఢిల్లీ, జనవరి 11 : పాకిస్తాన్‌తో యుద్ధంలో ఇటీవల భారత్ సాధించిన విజయం స్వాతంత్ర్యం సిద్ధించిన అనంతరం భారత్ ఆర్థిక, పారిశ్రామిక, సాంఘిక రంగాల్లో అవలంబించిన విధానాలు, కార్యక్రమాలకు విజయమని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి మొన్న ఇక్కడ అన్నారు.

హెబ్రాన్ మహల్ పార్కులో పెద్ద బహిరంగ సభలో ప్రధాని మాట్లాడుతూ, గత 20 సంవత్సరాల కాలంలో తీసుకున్న ప్రతి చర్య భారత్‌ను పటిష్టమైన దేశంగా రూపొందించడంలో తోడ్పడిందని, శత్రువును అడ్డుతగా ఎదుర్కొన గలిగేట్టు చేసిందని అన్నారు.

పాకిస్తాన్‌పై యుద్ధంలో విజయం సాధించిన తర్వాత మనం ఇప్పుడు దేశాన్ని ప్రతి రంగంలోను స్వయం సమృద్ధం చేయడానికి కృషి చేయవలసి వున్నదని ఆమెఅన్నారు. అన్ని రంగాలలోను భారత్‌ను స్వతంత్రదేశంగా రూపొందించడానికి మనం చేస్తున్న కృషి కొనసాగాలని, ఏ విషయంలోనూ మనం ఉదాసీనత చూపరాదని, అప్రమత్తంగా వుండాలని, మనం అప్రమత్తంగా వున్నందువల్లనే శత్రువును వోడించగలిగామని ప్రధాని పేర్కొన్నారు.

ఎవరినీ బెదిరించడం మన అభిమతంకాదని, కాని ఎటువంటి సవాళ్లనైనా ఎదుర్కొనడానికి మనం సిద్ధంగా వుండాలని ఆమె అన్నారు. బంగ్లాదేశ్‌లో భారత విజయం, భారత్, బంగ్లాదేశ్ ప్రజలకు మాత్రమే కాక, కీరాత ప్రభుత్వాల అణచివేత విధానాన్ని వ్యతిరేకించే ప్రపంచ ప్రజలందరి విజయమని శ్రీమతి గాంధి వివరించారు.

మనం ఎవరితోను పోరాటాన్ని వాంఛించలేదు, కాని పాకిస్తాన్ మనపై యుద్ధాన్ని రుద్దిందని, మన సైనికులే కాక, ప్రజలు కూడా చూపిన అనమాన సాహసాల కారణంగా మనం విజయం సాధించామని ఆమె అన్నారు. ప్రస్తుత ప్రపంచంలో మత ప్రాతిపదికపై ఏ దేశం మనజాలదని ఆమె స్పష్టం చేశారు.

తాను వివిధఅనుపత్రులనుసందర్శించి సాహస సంతోషాల్లోతమబాధలనుభరిస్తున్న,గాయపడిన సైనికులను కలుసుకుంటున్నానని, గాయపడిన వారిలో 15—20 ఏండ్ల వయస్సు కల ముక్తివాహినిలోని యువకులుకూడా వున్నారని ఆమె అన్నారు. ముక్తివాహిని, భారత్ సైనికుల సర్వాకనుం, కృతనిశ్చయంవల్ల మాత్రమే కాక, పాకిస్తాన్ సైనికులకు, ఆణచివేతకు గురి అయిన బంగ్లాదేశ్ ప్రజలు తమ పూర్తి మద్దతును అందజేసినందువల్లనే బంగ్లాదేశ్ విమోచన సాధ్యమయిందని ఆమె పేర్కొన్నారు.

మహాత్మా గాంధిచే ప్రారంభించబడి, దేశ స్వాతంత్ర్యానికి దారితీసిన స్వదేశీ ఉద్యమాన్ని ప్రజలు పునరుద్ధరించాలని, ప్రతి రంగంలోను స్వయం సమృద్ధిని, స్వావలంబనను సాధించాలని శ్రీమతి గాంధి కోరారు.

భారత్ ఇక ఎంత మాత్రం విదేశి సహాయంపై ఆధారపడజాలదని, సహాయం ఆందినా, అందకపోయినా దేశం తన కార్యక్రమాలు, విధానాలను కొనసాగించ గలదని, తన, స్వంత వనరులపైనే తన గమ్యాన్ని రూపుదిద్దుకొనగలదని ఆమె చెప్పారు.

జాతీయ రక్షణనిధి నిమిత్తం తాను ఇక్కడ స్వీకరించినవిరాళాలలో కొంతమొత్తాన్ని గాయపడిన సైనికులకు కృత్రిమ అంగాల తయారీ ఫ్యాక్టరీ నిర్మాణానికి వినియోగించడం జరుగుతుందని శ్రీమతి గాంధి ప్రకటించారు. సైనికులకు సహాయపడేందుకు పథకాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందిస్తున్నవని ఆమె చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠీ జాతీయ రక్షణనిధికి మూడుకోట్ల రూపాయల చెక్కును ప్రధానికి సమర్పించారు. ఉత్తర ప్రదేశ్ పౌరులందరి తరపున మరి 15 లక్షల రూపాయల చెక్కుకూడా ప్రధానికి సమర్పించబడింది.

కాంగ్రెస్ వాదులకు ప్రధానివిజ్ఞప్తి

పాకిస్తాన్‌లో యుద్ధంలో భారత్ విజయం సాధించిన అనంతరం పార్టీలో పోదికొన్న ఉత్సాహం కొనసాగిస్తూ చూడాలని, అన్ని రంగాల్లో స్వయం సమృద్ధి సాధనకు కృషి జరగాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి కాంగ్రెస్‌వాదులకు విజ్ఞప్తి చేశారు.

యు. పి. సి. సి. సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రధాని మాట్లాడుతూ, ప్రజలు ఉదాసీనతతో వుండరాదని, మనం యుద్ధం ముగిసి, శాంతియుతంగా జీవించాలని వాంఛిస్తున్నా, యుద్ధం ముగిసిందా అన్న విషయం ఎవరూ చెప్పజాలరని అన్నారు.

ప్రపంచంలో శాంతినే భారత్ వాంఛిస్తున్నదని, ఏ దేశానికి ముప్పు తలపెట్టాలనే తలంపు ఎన్నడూ లేదని శ్రీమతి గాంధి పేర్కొంటూ, భారత్ స్వయం సమృద్ధి సాధనకు కృషి చేయడం మాత్రమే కాక, కొత్తగా ఆవిర్భవించిన బంగ్లాదేశ్‌కు అవసరమైన సహాయం అందజేయుగలదని చెప్పారు.

అంతర్జాతీయ సమస్యలను కేంద్రానికి విడిచిపెట్టి ప్రజలతో సంబంధాలు పెట్టుకొని, వారి సహాయం పొందడంద్వారా ప్రజల దైనందిన సమస్యల పరిష్కారానికి యత్నించాలని కాంగ్రెసు వాదులకు శ్రీమతి గాంధి సలహా యిచ్చారు.

జిల్లా, పట్టణ స్థాయిలో కార్యక్రమాలు, పథకాలు రూపొందించాలని, కాంగ్రెస్ ఉన్నతాదర్శాలు, సంప్రదాయాలను దృష్టిలో పెట్టుకొని వారు తమ బాధ్యతలను నిర్వర్తించాలని ఆమె అన్నారు.

పోరాటంలో తమ ప్రాణాలు కోల్పోయిన వారు, వికలాంగులైన సైనికుల కుటుంబాలకు అన్ని విధాల సహాయం అందజేయవలసిందిగా కూడా కాంగ్రెస్ వాదులను ఆమె కోరారు.

స్వయం సమృద్ధి సాధనకు కృషి: ప్రధాని ఉద్బోధ

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి మొన్న ఇక్కడకు సమీపంలోని హిందూస్థాన్ ఏరోనాటిక్స్ సంస్థ ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేశారు. ఈ ఫ్యాక్టరీ నిర్మాణానికి 17 కోట్ల రూపాయలు ఖర్చు కాగలదని అంచనా.

భారత స్వయంసమృద్ధి సాధన కార్యక్రమంలో ఈ ప్రాజెక్టు మరొక మైలురాయిగా ప్రధాని అభివర్ణిస్తూ, ఇటువంటి పారిశ్రామిక సంస్థలు దేశ రక్షణ వంటి కీలక విషయాల్లో ఇతర దేశాలపై భారత్ ఆధారపడడాన్ని తగ్గించి, పటిష్టమైన దేశంగా రూపొందించగలవని అన్నారు.

ప్రపంచ శాంతి పరిరక్షణలో భారత్ కీలకమైన పాత్ర నిర్వహించాలంటే, అది పూర్తిగా స్వతంత్ర బద్ధమైన, స్వయం సమృద్ధమైన దేశంగా రూపొందాలని ఆమె అన్నారు.

సహాయం నిలిపివేసినదని ఏ దేశం పైన మనం ఫిర్యాదు చేయబోవడంలేదు. మనకుగా వున్నవే ఈ సహాయాన్ని వదులుకోవడం, లేదా తగ్గించుకొనే విషయం ఆలోచిస్తున్నామని ప్రధాని అన్నారు.

ఒకదేశంతన స్వక్షేమాన్ని పరిరక్షణకు తన ప్రాదేశిక సమగ్రత పరిరక్షణకు చర్య తీసుకొనే సమయంలో సహాయం నిలిపివేయడం కొన్ని దేశాలకు అలవాటుగా రూపొందిందని ప్రధాని అన్నారు. ప్రతి దేశం తన స్వంత విధానాలనుబట్టి వ్యవహరిస్తుంది కనుక, వారు ఎందుకు అలా చేశారో మనం చెప్పలేమని, మన విషయంలో ఎంతో గట్టి వాగ్దానాలు, ఒప్పందాలు చేసినప్పటికీ కూడా సహాయం నిలిపివేశారని, దీనివల్ల నేటి ప్రపంచంలో ఎవరిపైనా ఆధారపడడానికి వీలు లేదన్న విషయం మాత్రం ఋజువయిందని అన్నారు.

ఈ సహాయం వదులుకోవాలని మనంతట మనమే అనుకుంటున్నాం. శీఘ్రగతిని మారుతున్న ప్రపంచంలో శాస్త్రీయ, సాంకేతిక రంగాల్లో అభిప్రాయాల మార్పిడి చాలా అవసరం కనుక మిత్రదేశాలనుంచి సహాయం పొందడం ఎలాంటి హాని లేదు అని ప్రధాని అన్నారు.

సహాయం అంటే ఉచితంగా లభించేదన అపోహ కొందరిలో వుంది. ఇది నిజంకాదు. సహాయంగా స్వీకరించిన ప్రతి పైసాకూ వాపసు చెల్లించడం జరుగుతుంది. మన ఆర్థిక, పారిశ్రామిక కార్యక్రమాలకు సహాయ పడుతున్న వివిధ దేశాలకు వడ్డీతోసహా మనం పెద్ద మొత్తాలు వాపసు చెల్లించాము అని ఆమె వివరించారు.

భారత్‌ను పటిష్టమైనదిగా, ఆర్థికంగా స్వతంత్రదేశంగా రూపొందించేందుకు, పాకిస్తాన్‌తో 14 రోజుల యుద్ధకాలంలో ప్రదర్శించిన ఉత్సాహం, క్రమశిక్షణతో సమైక్యంగా ప్రజలు కృషి చేయాలని ప్రధాని ఉద్బోధించారు.

అంతర్జాతీయ అజ్ఞాయిషీ సంఘం అధ్యక్షురాలిగా భారత్ పత్రికపత్తి

అమెరికా సవాలుచేసే సూచన : హనోయ్‌తో సంబంధాలపై ఢిల్లీ నిర్ణయం పట్ల విమర్శ

వాషింగ్టన్, జనవరి 11 : ఉత్తర వియత్నాంతో రాయబారి స్థాయికి సంబంధాలు పెంచుకోవాలని భారత్ తీసుకున్నని ర్ణయం దృష్ట్యా ఇండోచైనాపై అంతర్జాతీయ అజమాయిషీ సంఘానికి భారత అధ్యక్ష పదవిని అమెరికా సవాలు చేయవచ్చునని అమెరికన్ అధికారవర్గాలవారు మొన్న చెప్పారు.

(జెనీవా ఒప్పందంపై అమెరికా ఎన్నడూ సంతకం చేయకపోవడం, అంతర్జాతీయ అజమాయిషీ సంఘానికి ఎన్నడు నిధులు చెల్లించని కారణంగా, ఈఒప్పందం విషయమై జోక్యం చేసుకొనే హక్కు సాంకేతికంగా అమెరికాకు లేదని న్యూఢిల్లీలోని పరిశీలకులు భావిస్తున్నారు).

అయితే ఇండో—చైనాపై 1954 జెనీవా ఒప్పందాన్ని అమలు పరచని అంతర్జాతీయ అజమాయిషీ సంఘం ప్రయోజనం ముగిసిందన్న దక్షిణ వియత్నాం అభిప్రాయాన్ని మాత్రం అమెరికా బలపరచదని అమెరికన్ అధికారులు అన్నారు.

ఇది ఇలా వుండగా, అమెరికన్ అధ్యక్ష పదవికి డెమొక్రాటిక్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేయ సంకల్పించిన సెనేటర్ జార్జి మక్‌గోవర్న్, హనోయ్‌తో దవుత్యసంబంధాల స్థాయిని పెంచుకొనడానికి భారత్ తీసుకున్న చర్యపై అమెరికా వ్యాఖ్యానించడాన్ని తీవ్రంగా విమర్శించారు. భారత పాకిస్తాన్ యుద్ధం సందర్భంగా అమెరికా వ్యవహరించిన తీరు ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్యదేశం మనసును విరిచివేసి వుండవచ్చునని పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన అన్నారు.

ఉత్తర వియత్నాంతో రాయబారి స్థాయి సంబంధాలు ఏర్పరచుకొనడానికి భారత్ తీసుకున్న నిర్ణయం పాకిస్తాన్‌తో యుద్ధంలో భారత చర్యలను అమెరికా విమర్శించినందుకు తీసుకున్న ప్రతీకారంగా ఇక్కడ అధికారులు భావిస్తున్నారు.

1969 మధ్యకాలంనుంచీ హనోయ్‌తో రాయబారి స్థాయి దవుత్య సంబంధాలు ఏర్పరచుకొనే విషయం భారత ప్రభుత్వం పరిశీలిస్తున్నదని వారన్నారు. హనోయ్‌లో ఢిల్లీ రాయబారి స్థాయి సంబంధాలు ఏర్పరచుకోవడం, పాకిస్తాన్‌తో యుద్ధంలో భారత్‌ను గట్టిగా సమర్థించిన సోవియెట్ యూనియన్‌తో తమ సంబంధాలలో భాగంగా తీసుకున్న చర్య అని కూడా వారన్నారు.

అమెరికన్ యుద్ధ కైదీల విముక్తికి అధ్యక్షుడు నిక్సన్ కృషి చేస్తున్న తరుణంలో భారత్ తీసుకున్న ఈ చర్య, భారత్—పాకిస్తాన్ యుద్ధకాలం నుంచి సాగిస్తున్న భారత్ అమెరికన్ సంబంధాలలో మరొక దెబ్బ అని వారు భావిస్తున్నారు.

సైగాన్, జనవరి 11 : దక్షిణ వియత్నాం విదేశాంగ మంత్రిత్వశాఖ మొన్న భారత దవుత్య ప్రతినిధి శ్రీ మదన్ జీత్‌సింగ్‌ను పిలిపించి, ఉత్తర వియత్నాంకు పూర్తి దవుత్య స్థాయి గుర్తింపును ఇచ్చినందుకు న్యూఢిల్లీకి తమ మనులికమైన నిరసన తెలియజేయవలసిందిగా కోరింది.

ఇది "అమిత్రచర్య"గా దక్షిణ వియత్నాం భావిస్తున్నట్టు భారత ప్రభుత్వానికి తెలపవలసిందిగా తనను కోరడం జరిగిందని శ్రీ సింగ్ రాయిటర్ విలేఖరికి చెప్పారు.

ఉత్తర వియత్నాంతో భారత పూర్తి దవుత్య సంబంధాలను ఏర్పాటు చేసుకోవడం అనవసరమైన కవ్వింపు చర్య అని, సైగాన్‌లో కూడా పూర్తి దవుత్య సంబంధాలను భారత్ ఏర్పాటు చేసుకోవాలని దక్షిణ వియత్నాం ఉప విదేశాంగ మంత్రి ట్రాన్ కిమ్‌ఫాంగ్ అన్నారు.

హనోయ్‌తో పూర్తి దవుత్య సంబంధాలు ఏర్పాటు చేసుకొని, సైగాన్‌లో ఏర్పాటు చేసుకొనక పోవడం అంతర్జాతీయ అజమాయిషీ సంఘం అధ్యక్షురాలిగా భారత అధికారాన్ని తుడిచి పెట్టగలదని తనకు వారు చెప్పడం జరిగిందని, శ్రీ సింగ్ అన్నారు.

జిల్లా తాత్కాలిక కాంగ్రెస్ సంఘాల నిర్మాణం కోసం గాంధి భవనంలో ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులవద్దకు రాయబారం చెయ్యవచ్చి జనం

ఆకాశవాణి

తెలుగులో వార్తలు : ఉ. 7.05 మ. 12.30 సా. 7.05
ఆంగ్లంలో వార్తలు : ఉ.7.02. 8.10, 9.02 మ. 2.00. సా. 6.00 రా. 9.00.

గురువారం జనవరి 13

హైదరాబాద్—ఎ
(405.4 మీ)

విశాఖపట్నం (322.6 మీ)
కడప (333.3 మీ)
సా. 5.30 నుండి రా. 10.30 వరకు

ఉ. 6.00 సంప్రదాయతరం 6.04 మంగళధ్వని 6.10 భక్తి రంజని 6.40 సూక్తి సుధాస్రవంతి 6.45 ద్వారం రమణకుమార: నాత్రం 7.15 సంగీత శిక్షణ 7.45 లలితసంగీతం 8.20 విజయవాడనే

మ. 12.05 చిత్రసీమ 12.40 కార్మికుల కార్యక్రమము 1.10 వాద్యగోష్ఠి 1.30 నాత్రం

సా. 5.30 దెబ్బకు 6.30 గ్రామజల్లి 7.00 అనగ అనగ — కథానిక 7.15 ఇల్లూ వాకిలి 7.30 మీరు కోరిన పాటలు 8.00 ప్రసంగం 8.15 లలితసంగీతం 8.30 ప్రసంగం 8.45 జానపద గేయాలు 915 ద్వారం రమణకుమార: నాత్రం 10.30 జనగణమన.

హైదరాబాద్—బి
(217.4 మీ)

ఉ. 6.30 సంప్రదాయతరం 7.35 మంగళ సంగీత్ 8.20 ఫిల్మ్‌గానే 9.00 కవులు జేసిన భక్తి: ఇలాగే

మ. 2.00 ఆరోగ్యకృష్ణాన్: సలోన్ 2.20 ఫిల్మ్‌గానే 2.50 మంగళసంగీత్

సా. 5.30 కర్ణాటక సంగీతం 5.45 చిత్రసీమ 6.40 ఫిల్మ్‌గానే 7.05 హిందూస్థానీ సంగీతం 7.20 భారతదర్శిని 8.25 వేణువు 9.00 ఫిల్మ్‌గానే 9.30 సైరంగ్ 10.30 జనగణమన.

విజయవాడ
(357.1 మీ)

విశాఖపట్నం (322.6 మీ)
ఉ. 6.00 నుండి 9.00 వరకు
మ. 11.45 నుండి 2.30 వరకు

ఉ. 5.55 సంప్రదాయతరం 6.04 భక్తి రంజని 6.40 సూక్తిసుధాస్రవంతి 7.15 సంగీత శిక్షణ 7.30 సంస్కృతపాటము 7.45 సుబుద్ధి సంగీత్ 8.20 టి. రక్షిణా మూర్తి: క్లారినెట్

మ. 11.45 చిత్రతరంగిణి 12.05 నెమ్మంగుడి శ్రీనివాసయ్యర్ 12.40 కార్మికుల కార్యక్రమము 1.10 ఏపిడిసంటలు 1.20 చిత్రతరంగిణి 1.30 క్లారినెట్ 2.10 పయోబిన్

సా. 5.30 హైదరాబాదీ నవలి 5.55 స్థానిక ప్రకటనలు 6.15 గ్రామజల్లి 6.40 చిత్రతరంగిణి 7.15 సంటసీమలు 7.45 యువభారతి 9.15 లలితసంగీతం 10.30 జనగణమన

మద్రాస్—ఎ
(416.7 మీ)

ఉ. 5.55 సంప్రదాయతరం 6.35 సంగీతామృతం 9.04 చిత్రగానం

మ. 11.30 పాటలాలకు 2.10 పాపాతి కృష్ణ కథా 3.24 పెళ్లిపై

సా. 5.00 వాద్యసంగీతం 5.04 ఎ. కె. పరోజీ పాటలు 7.00 చిత్రగానం 8.00 పెంజై వైద్యనాథ భాగవతార్ 9.15 సంస్కృత కార్యక్రమము 10.00 గానం 10.30 చిత్రగానం 11.04 జనగణమన.



Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswar Rao at the Andhra Patrika Press, Gandhinagar Vijayawada-3 Editor : Sambhu Prasad. Phone : Vijayawada 75660 & 75226

రేపే విడుదల!
ఈదిగువ కేంద్రములలో ఉదయం ఆటతో ప్రారంభం!

విజయవాడ	—	ఊర్వశి 70 MM (ఏసి) శ్రీరామా
హైదరాబాద్	—	సంగమ్ (ఏసి) కమల్
సికింద్రాబాద్	—	రాజేశ్వరి
విశాఖపట్నం	—	చిత్రాలయ మనోరమ
గుంటూరు	—	శ్రీకృష్ణా పిక్చర్ ప్యాలెస్ శేష్ మహల్
రాజమండ్రి		జయశ్రీ శ్యామల
నెల్లూరు	—	శ్రీ వినాయకసినిమా శ్రీ వెంకటేశ్వర
కాకినాడ	—	సినిమా మెజెస్టిక్ విజ్ఞ
తెనాలి	—	గెయిటీ
విజయనగరం	—	న్యూపూర్ణా
భీమవరం	—	శ్రీ సత్యకృష్ణ
గుడివాడ	—	గంగామహల్
మచిలీపట్నం	—	నవకళా
చీరాల	—	శాంతి
అమలాపురం	—	కమలేశ్వర
ఏలూరు	—	శ్రీ పాండురంగా
శ్రీకాకుళం	—	శ్రీ ఆంజనేయ
బొబ్బిలి	—	శ్రీకృష్ణ
తణుకు	—	వెంకటేశ్వర
బళ్లారి	—	మోతి
కడప	—	అప్సర
కర్నూలు	—	నేతాజీ
తిరుపతి	—	పళని
చిత్తూరు	—	శ్రీ శ్రీనివాస
వరంగల్	—	సరోజ్
ఖమ్మం	—	అంబె పిక్చర్ ప్యాలెస్
అనంతపూర్	—	నీలం థియేటర్